RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



11 ఏప్రిల్ 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:267

# యంగ్ ఇండియా నా బ్రాండ్

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి







రంగారెడ్డి

**ప్రజాబలం ప్రతినిధి:**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రాథమిక స్థాయిల్లోనే అస్పష్టత ఉన్నదని గమనించి, ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేసినట్టు వివరించారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా గతేడాది శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ మంచిరేవులలో ఏర్పాటు చేసిన పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు.

విద్య, ఉద్యోగం, ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా. తరగతి గదులను బలంగా నిర్మించినప్పుడే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ప్రజలు మాకిచ్చిన అధికారం ప్రజలకు ఉపయోగపడాలి. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలి. యంగ్ ఇండియా మా బ్రాండ్. అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుంది.

ప్రభుత్వ బేసిక్ ఎడ్యుకేషన్‌లో విధానంలోనే చిన్న అస్పష్టత ఉన్నదని నిపుణులతో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం. నిపుణులతో చర్చించాం. ప్రభుత్వ బడుల్లో ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టాలని ఆలోచన చేశాం. ప్రైవేటు స్కూళ్లల్లో ఎలాగైతే పిల్లలకు రవాణా సౌకర్యం ఉంటుందో అదే తరహాలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచితంగా రవాణా సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమమైన ప్లే స్కూల్ విద్యను అందించాలని నిర్ణయించాం.

రాష్ట్రంలో 29 వేల ప్రభుత్వ స్కూళ్లు ఉంటే, వాటిల్లో 18.50 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ప్రైవేటులో 11,500 స్కూళ్లు ఉంటే వాటిల్లో 30 లక్షల మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు పని చేస్తున్నప్పటికీ విద్యార్థులు చేరడం లేదంటే మన విధానంలోనే లోపం ఎక్కడుందో ఆలోచన చేశాం.

5 సంవత్సరాల వయసు ఉంటేనే ప్రభుత్వ స్కూళ్లకు పంపాలన్న నిబంధన ఉంది. అదే ప్రైవేటు స్కూళ్లల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ విధానం ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. మూడేళ్లు ప్రైవేటు స్కూళ్లల్లో చదివించి ఒకటవ తరగతికి ప్రభుత్వ స్కూళ్లకు ఎవరూ మార్చడం లేదు.

విధి నిర్వహణలో కాలం గడుపుతూ కుటుంబాలకు సమయం ఇవ్వలేక, పిల్లల చదువులపై సరైన దృష్టిని సారించలేక వారు ఎలా చదువుకుంటున్నారో తెలియక ఆందోళన పడుతున్న పోలీసు సిబ్బందికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఒక మంచి అవకాశం. హెూంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు కాకీ డ్రెస్ వేసుకునే ప్రతి పోలీసుకు ఈ స్కూల్ అత్యంత ప్రాముఖ్యమైనది. పోలీసు సిబ్బంది ఆలోచన, వారిలోని ఆవేదనపై నాకు ఒక స్పష్టమైన అవగాహన ఉంది. గతంలో పాలించిన ముఖ్యమంత్రులకు ఒక్కో అంశంపై ఒక్కొక్కరు ప్రాధాన్యతగా ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసినట్టే యంగ్ ఇండియా అన్నది మా బ్రాండ్.

పెద్ద పెద్ద సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. %×ూఖ% తో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ మొదలుపెట్టుకున్నాం. మాస్టర్స్ చేయడానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీలో డిగ్రీని కూడా ప్రవేశపెట్టాం. ఆ వర్సిటీలో మొదటి బ్యాచ్‌కు నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చాయి.

ఇదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపట్టాం.

ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీ అంటూ రకరకాల బ్రాండింగ్‌తో గొప్ప గొప్ప స్కూళ్లు ఉన్నట్టుగానే సమాజంలో నిత్యం సేవలు అందిస్తున్న పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పోలీసు స్కూలును ప్రారంభించాం.

పోలీసు స్కూల్‌లో చదివామన్న ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకోవడానికి ఈ స్కూల్ ను తీర్చిదిద్దాలి. అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ముఖ్యమంత్రిగా నేను మీతో ఉంటా. నిధులు, అనుమతులు ఏం కావాలన్నా ఇబ్బంది రాదని మాట ఇస్తున్నా. కేజీ నుంచి పీజీ వరకు మీ స్కూల్‌ను మీరు తీర్చిదిద్దుకోండి.

హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఎన్నో కంపెనీలకు పోలీసులు రక్షణ కల్పిస్తూనే ఉన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ సంస్థలు కొన్ని నిధులను అందించాల్సిన బాధ్యత ఉంది. పోలీస్ స్కూల్‌కు వంద కోట్లతో కార్పస్ ఫండ్ ఉండే విధంగా ఆలోచనలు చేయండి. అందుకు అవసరమైన సహకాన్ని ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ సమయంలో మంచి క్యాంపస్‌ను తయారు చేసినందుకు అభినందనలు. పోలీసు కుటుంబాల పిల్లలు వీలైనంత మందిని ఇక్కడ చదివించుకోండి. వారికి ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడంపై ఆలోచన చేద్దాం. విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దు. మీ పిల్లల్లో స్ఫూర్తిని నింపండి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , లోక్‌సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రాజేంద్రనగర్ ఎమ్మెల్యేప్రకాష్‌గౌడ్ , ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ,ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ డీజీపీ జితేందర్ , హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, యంగ్ ఇండియా పోలీస్ అకాడమీ, స్కూల్ ఇంచార్జ్ సీవీ ఆనంద్ , గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర , ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## అపెరల్ పార్క్ యూనిట్ లో ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



***పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్) యూనిట్ ను ప్రారంభించి, కార్మికులు, ఉద్యోగులతో ముఖాముఖి, భోజనం అనంతరం తిరుగు ప్రయాణం హాజరైన కలెక్టర్, ఎస్పీరాజన్న***

**సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10 (ప్రజాబలం ప్రతినిధి)**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్) యూనిట్ ను శుక్రవారం రాష్ట్ర జిల్లా ఇన్చార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అపెరల్ పార్క్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితె, అధికారులతో కలిసి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విప్ మాట్లాడారు. మంత్రులు లిపంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్) ను ప్రారంభించి, పరిశ్రమను పరిశీలిస్తారని వివరించారు. అనంతరం యూనిట్ లోని కార్మికులు, ఉద్యోగులతో ముఖా ముఖి ఉంటుందని, భోజనం చేసి, తిరుగు ప్రయాణం అవుతారని తెలిపారు. మంత్రుల రాక సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఏర్పాట్ల పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి భూముల్లో కేంద్రకమిటీ

**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఏప్రిల్ 10, తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచిన కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూవివాదంలో కీలక అప్‌డేట్ ఇది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం జోక్యం చేసుకుంది. అసలేం జరుగుతుందో తెలుసుకునేందుకు కేంద్ర పర్యావరమ, అటవీ శాఖల సాధికార కమిటీ వచ్చింది. క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. వివరాలు నమోదు చేసుకున్న తర్వాత నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. సెంట్రల్ ఎంపవర్ కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్‌తోపాటు మరో ఇద్దరు ఈ కమిటీలో ఉన్నారు. ఈ ఉదయం హైదరాబాద్ చేరుకున్న ఈ కమిటీ విచారణ చేస్తోంది. . ఇవాళ రేపు కంచ గచ్చిబౌలి భూముల్లో తిరిగి పరిశీలించనున్నారు. అక్కడి వారితో కూడా మాట్లాడబోతున్నారు. ప్రభుత్వ అధికారులతో కూడా సమావేశంకానున్నట్టు తెలుస్తోంది. కంచగచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. అక్కడ జరుగుతున్న పనులు ఆపాలని ఆదేశించిన కోర్టు ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ తన పని స్టార్ట్ చేసింది.3 ఏప్రిల్ 2025న సుప్రీంకోర్టు ఈ భూముల వివాదంలో కీలక వ్యాఖ్యలు చేసింది. వివాదాస్పద భూముల్లో చెట్లు నరికివేత, చదును చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. హైకోర్టు ఇచ్చిన నివేదిక ప్రకారం కంచ గచ్చబౌలి భూముల్లో చెట్లు నరికివేసినట్టు తేలిందని ఇది చాలా సీరియస్ విషయమని అభిప్రాయపడింది.

## బంగ్లాదేశ్ కు భారత్ షాక్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10, బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం భారత వ్యతిరేక విధానాలు పాటిస్తోంది. దీంతో భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ కు షాక్ ట్రీట్ మెంట్ ఇచ్చింది. ఇకపై భారత భూభాగం మీదుగా బంగ్లాదేశ్ ఇతర దేశాలకు చేసే ఎగుమతులకు అనుమతిని రద్దు చేసింది. ఒక దేశం పక్క దేశం భూభాగం మీదుగా ఇతర దేశాలకు ఎగుమతులు చేసే ప్రక్రియను ట్రాన్స్‌షిప్‌మెంట్ అని అంటారు.భారత ప్రభుత్వం.. బంగ్లాదేశ్‌కు ఇస్తున్న ముఖ్యమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసినట్టు ప్రకటించింది. 2020లో బంగ్లాదేశ్‌కు ఈ సదుపాయాన్ని భారత ప్రభుత్వం అందించింది. దీని ద్వారా బంగ్లాదేశ్ తన ఎగుమతి సరుకులను భారతదేశంలోని భూభాగం మీదుగా ఉన్న ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్లను ఉపయోగించి భారత ఓడరేవులు, విమానాశ్రయాలకు పంపించి, అక్కడి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు అలా కుదరదని ఇండియా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వచ్చింది.ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం ద్వారా బంగ్లాదేశ్ తన సరుకులను నేపాల్, భూటాన్ వంటి దేశాలకు వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేయగలిగేది. అయితే భారత ప్రభుత్వం ఈ సదుపాయాన్ని నిలిపివేయడానికి అనేక కారణాలను పేర్కొంది.

మిగతా 2లో

## తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

**పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం**

**ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా**

**దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక భేటీ**



తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిధ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్ లో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యకంగా సమావేశమై తెలంగాణ ఆతిధ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు

జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజంను అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు .

# ప్రజాబలం

11 ఏప్రిల్ 2025 శుక్రవారం


# ఉరిశిక్షలు అమానవీయమా?

ఒకవంక ఉరిశిక్షలు లేని వైపుగా ప్రపంచం ప్రయాణిస్తుండగా, రోజురోజుకు అత్యధికంగా దేశాలు చట్టపరంగా ఉరిశిక్షలను రద్దు చేయడమో, చట్టంలో ఉన్నప్పటికీ అమలు చేయకుండా ఉండటమో లేదా పరిమితంగా అమలు చేయడమో చేస్తుండగా, గత పదేళ్లలో అకస్మాత్తుగా రికార్డు స్థాయిలో ఉరిశిక్షల అమలు ఆందోళన కలిగిస్తున్నది. అయితే, అమలు చేస్తున్న దేశాల సంఖ్య తగ్గుతూ ఉండడంతో మరణశిక్షలు లేని ప్రపంచం త్వరలో సాధ్యం అనే అభిప్రాయం కలుగుతున్నది. 2015 తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉరిశిక్షలు అత్యధికంగా నమోదయ్యాయని, 2024 లో 15 దేశాలలో 1,500 మందికి పైగా మరణశిక్ష అమలు చేశారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక వెల్లడించింది. మరణశిక్షలు 2024 నివేదిక ప్రకారం, 2024లో 1,518 మరణశిక్షలు నమోదయ్యాయి. 2015 తర్వాత అత్యధిక సంఖ్య (కనీసం 1,634) మధ్యప్రాచ్యంలో నమోదయ్యాయి. అయితే, వరుసగా రెండవ సంవత్సరం, మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాలు రికార్డు స్థాయిలో అత్యల్ప స్థాయి లో ఉన్నాయి. ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న చైనాలో ఉరి తీయబడినట్లు భావిస్తున్న వేలాది మంది వ్యక్తుల సంఖ్య లేదు, అలాగే ఉత్తర కొరియా, వియత్నాం కూడా మరణశిక్షను విస్తృతంగా ఆశ్రయిస్తున్నాయని తెలుస్తున్నది. పాలస్తీనా, సిరియాలో కొనసాగుతున్న సంక్షోభాల కారణంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక సంఖ్యను నిర్ధారించలేకపోయింది. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలే మొత్తం మీద అమలులో ఉన్న మరణశిక్షల సంఖ్య పెరగడానికి కారణమయ్యాయి. మొత్తం మీద, ఈ మూడు దేశాలలో 1,380 మరణశిక్షలు అమలు అయ్యాయి. ఇరాక్ తన మరణశిక్షలను దాదాపు నాలుగు రెట్లు పెంచింది (కనీసం 16 నుండి 63కి). సౌదీ అరేబియా తన వార్షిక మరణశిక్షల సంఖ్యను రెట్టింపు చేసింది (172 నుండి కనీసం 345కు). ఇరాన్ గత సంవత్సరం కంటే 119 మందిని ఉరితీసింది (కనీసం 853 నుండి కనీసం 972లు). ఇవి తెలిసిన మొత్తం మరణశిక్షలలో 64%. 'మరణశిక్ష అనేది నేటి ప్రపంచంలో చోటులేని ఒక అసహ్యకరమైన నేరం. వేల కొద్దీ మరణశిక్షలకు కారణమని మేము విశ్వసించే కొన్ని దేశాలలో గోప్యత పరిశీలనను కప్పిపుచ్చుతూనే ఉన్నప్పటికీ, మరణశిక్షను నిలుపుకున్న రాష్ట్రాలు ఒక వివిక్త మైనారిటీ అని స్పష్టంగా తెలుస్తుంది. 2024లో కేవలం 15 దేశాలు మాత్రమే మరణశిక్షలను అమలు చేస్తున్నాయి. ఇది వరుసగా రెండవ సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యల్ప సంఖ్య, ఇది ఈ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షనుండి దూరంగా ఉండటానికి సంకేతం' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామార్డ్ తెలిపారు. 'గత సంవత్సరం మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా కారణమయ్యాయి. తెలిసిన మరణశిక్షలలో 91% కంటే ఎక్కువ అమలు చేశారు. మానవ హక్కులను ఉల్లంఘించాయి. మాదకద్రవ్యాల సంబంధిత, ఉగ్రవాద ఆరోపణల కోసం ప్రజల ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా తీసుకున్నాయి. '2024లో అత్యధిక సంఖ్యలో మరణశిక్షలు అమలు చేసిన ఐదు దేశాలు చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యెమెన్.

మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్న అధికారులు 2024 అంతటా, ప్రజాభద్రతను మెరుగుపరుస్తుందని లేదా జనాభాలో భయాన్ని కలిగించడానికి తప్పుడు నెపం తో నాయకులు మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చూసింది. కరోనా మహమ్మారి ముగిసినప్పటి నుండి మరణశిక్షలలో స్థిరమైన పెరుగుదల ధోరణిని నమోదు చేస్తున్న అమెరికాలో 25 మందికి ఉరిశిక్ష విధించారు. 2023లో విధించిన 23 మందికన్నా ఒకరికి ఎక్కువ. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ట్రంప్ 'హింసాత్మక రేపిస్టులు, హంతకులు, రాక్షసుల నుండి' ప్రజలను రక్షించడానికి మరణశిక్షను ఒక సాధనంగా పదేపదే ఉపయోగించారు. ఆయన అమానవీయ వ్యాఖ్యలు మరణశిక్ష నేరాలపై ప్రత్యేకమైన నిరోధక ప్రభావాన్ని కలిగి ఉందనే తప్పుడు కథనాన్ని ప్రోత్సహించాయి. మధ్యప్రాచ్య ప్రాంతంలోని కొన్ని దేశాలలో, మానవ హక్కుల రక్షకులు, అసమ్మతివాదులు, నిరసనకారులు, రాజకీయ ప్రత్యర్థులు, జాతి మైనారిటీలను నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షలను ఉపయోగించారు. 'పాలకులను సవాలు చేయడానికి ధైర్యం చేసేవారు అత్యంత క్రూరమైన శిక్షలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియాలో మాట్లాడేంత ధైర్యవంతులైన వారిని నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షను ఉపయోగించారు' అని ఆగ్నెస్ కల్లామార్డ్ పేర్కొన్నారు. '2024లో, ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్ తిరుగుబాటు సమయంలో ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపనను సవాలు చేసిన వ్యక్తులను శిక్షించడానికి ఇరాన్ మరణశిక్షను ఉపయోగించడంలో పట్టుదలతో ఉంది'.'గత సంవత్సరం వారిలో ఇద్దరు మానసిక వైకల్యం ఉన్న యువకుడితో సహా అన్యాయమైన విచారణలు, హింసతో కళంకితమైన 'ఒప్పుకోలు' తర్వాత తిరుగుబాటుకు సంబంధించి ఉరి తీయబడ్డారు. పాలకులు అధికారంపై తమ పట్టును బిగించుకోవడానికి ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో రుజువు చేసింది. 2011 నుండి 2013 మధ్య 'ప్రభుత్వ వ్యతిరేక' నిరసనలకు మద్దతు ఇచ్చిన దేశంలోని షియా మైనారిటీ జాతీయులను శిక్షించడానికి, రాజకీయ అసమ్మతిని నిశ్శబ్దం చేయడానికి సౌదీ అధికారులు మరణశిక్షను ఆయుధంగా ఉపయోగించడం కొనసాగించారు. ఆగస్టులో అల్-ఖైదాలో చేరడానికి సంబంధించిన ఉగ్రవాద సంబంధిత నేరాలకు అధికారులు అబ్దుల్ మజీద్ అల్-నిమ్రను ఉరి తీశారు. ప్రారంభ కోర్టు పత్రాలు నిరసనలలో పాల్గొనడాన్ని సూచిస్తున్నప్పటికీ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మరణశిక్షలను తిరిగి అమలు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది. బుర్కినా ఫాసో సైనిక అధికారులు సాధారణ నేరాలకు మరణ శిక్షను తిరిగి ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించారు. 2024లో అమలు చేసిన ఉరిశిక్షలలో 40% కంటే ఎక్కువ మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు చట్టవిరుద్ధంగా అమలు చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, ప్రమాణాల ప్రకారం, మరణశిక్షను 'అత్యంత తీవ్రమైన నేరాలకు' పరిమితం చేయాలి. మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం ఈ పరిమితిని చేరుకోదు. 'చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, సింగపూర్‌లలో మాదకద్రవ్యాల సంబంధిత ఉరిశిక్షలు ప్రబలంగా ఉన్నాయి. దీనికి ఎటువంటి నిర్ధారణ సాధ్యం కానప్పటికీ బహుశా వియత్నాం అనేక సందర్భాల్లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారిపై అసమాన ప్రభావాన్ని చూపుతుందని స్పష్టమైంది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను తగ్గించడంలో ఇది ఎటువంటి నిరూపితమైన ప్రభావాన్ని చూపలేదు' అని ఆగ్నెస్ తెలిపారు.'మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రోత్సహించే నాయకులు అసమర్థమైన, చట్టవిరుద్ధమైన పరిష్కారాలను ప్రతిపాదిస్తున్నారు. మాల్దీవులు, నైజీరియా, టోంగా వంటి మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్న దేశాలు, మానవ హక్కులను తమ మాదకద్రవ్య విధానాలలో కేంద్రంగా ఉంచడానికి వారిని ప్రోత్సహించాలి' అని సూచించారు. మరణశిక్షల సంఖ్య పెరిగినప్పటికీ, వాటిని అమలు చేసిన దేశాలు కేవలం 15 దేశాలు మాత్రమే. 113 దేశాలు పూర్తిగా రద్దు చేయగా, మొత్తం 145 దేశాలు చట్టంలో లేదా ఆచరణలో మరణశిక్షను రద్దు చేశాయి. 2024లో జింబాబ్వే సాధారణ నేరాలకు మరణశిక్షను రద్దు చేసే బిల్లుపై చట్టంగా సంతకం చేసింది. మొదటిసారిగా, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మరణశిక్ష వాడకంపై తాత్కాలిక నిషేధంపై పదవ జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. మలేషియాలో మరణశిక్ష సంస్కరణలు కూడా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్న వ్యక్తుల సంఖ్యను 1,000 కంటే ఎక్కువ తగ్గించడానికి దారితీశాయి. ఇంకా అంతర్జాతీయంగా మరణశిక్షలు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం ప్రభావం చూపుతున్నది. జపాన్‌లో దాదాపు ఐదు దశాబ్దాలు మరణశిక్ష అనుభవించిన హకమడ ఇవావో సెప్టెంబర్ 2024లో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఇది 2025 వరకు కొనసాగింది. మార్చిలో, విచారణలో తీవ్రమైన లోపాలు ఉన్నప్పటికీ అలబామాలో మరణశిక్ష విధించబడిన నల్లజాతి వ్యక్తి రాకీ మైయర్స్‌కు అతని కుటుంబం, న్యాయ బృందం, మాజీ జ్యూరీ, స్థానిక కార్యకర్తలు, అంతర్జాతీయ సమాజం నుండి వచ్చిన పిలుపుల మేరకు క్షమాభిక్ష ప్రసాదించబడింది. మరణశిక్షను అంతం చేయాలని ప్రచారం చేయడానికి ప్రజలు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, అది నిజంగా పని చేస్తుంది అని ఆగ్నెస్ కల్లామార్డ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరణశిక్షను ఆయుధంగా మార్చాలని నిర్ణయించుకున్న మైనారిటీ నాయకులు ఉన్నప్పటికీ, ఆటుపోట్లు మారుతున్నాయి.

# హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు చెక్

**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ నగర వాసులకు మరో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది సిటీలో ఎక్కడా లేని విధంగా రెండు ఫ్లైఓవర్లపై నుంచి దీన్ని చేపట్టారు.

గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా రూ.200 కోట్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

శరవేగంగా పనులు:

ఐటీ కారిడార్‌లో వాహనదారులకు త్వరలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఎస్ఆర్డీపీ ప్రాజెక్ట్ ద్వారా శిల్పా లేఅవుట్ ఫేజ్ 2 పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. గచ్చిబౌలి అవుటర్ రింగ్ రోడ్డును మొదలుకుని కొండాపూర్ వరకు దాదాపు 1.2 కిలోమీటర్ల మేర చేపట్టిన ఫ్లైఓర్ నిర్మాణ పనులు దాదాపుగా 90 శాతం పూర్తి అయ్యాయి.

వచ్చేనెలలో ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభించేందుకు ఇప్పటికే జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 1.2 కిలోమీటర్ల మేర, 24 మీటర్ల వెడల్పుతో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతోంది. రాత్రి, పగలు ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు.

ఫ్లైఓవర్ ప్రత్యేకత:

ఈ ఫ్లైఓవర్ మల్టీలెవల్ ఫ్లైఓవర్. కింద రెండు ఫ్లైఓవర్లు ఉండగా, దాని పైనుంచి మూడో ఫ్లైఓవర్‌ను నిర్మించారు. గతంలో ఉన్న గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్ కింద ఉండగా, దాని మీద శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై ఫేజ్ 2 ఫ్లైఓవర్‌ను కొత్తగా నిర్మించారు. ఈ ప్రాజెక్టును అత్యాధునికమైన టెక్నాలజీని ఉపయోగించి ఇంజనీరింగ్ నిపుణులు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి వచ్చే వాహనాలు గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌లో గంటల తరబడి నిరీక్షించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఈ కొత్త ఫ్లైఓవర్ అందుబాటులో వస్తే ఆ వాహనాలు అన్నీ ఈ ఫ్లైఓవర్ మీదుగా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి దాదాపు మూడేళ్లు అవుతున్నప్పటికీ పనుల్లో పురోగతి రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫ్లైఓవర్ పనులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. గడిచిన ఏడాది వ్యవధిలోనే ఈ ఫ్లైఓవర్ పనులు శరవేగంగా ముందుకు సాగాయి.

## జిల్లాలో నలుగురు మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు:జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.





**సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 10 (ప్రజాబలం ప్రతినిధి)** శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రుల రాక సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ .ఈ సందర్భంగా మాట్లాడుతూ..

అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి మంత్రుల రాక సందర్భంగా సుమారు 300 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.యూనిట్ ప్రారంభోత్సవ ప్రాంగణంలో,విఐపి గ్యాలరిలో,సభ ప్రాంగణంలో,వివిఐపి, జనరల్ పార్కింగ్ ప్రదేశలలో బందోబస్తులో ఉన్న అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ నశేషాద్రిని రెడ్డి,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సదన్ కుమార్, మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐలు రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# కేజ్ కల్చర్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్

## నిర్వహణపై పలు సూచనల అందజేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా , ఏప్రిల్ 10 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలోని మధ్య మానేర్ రిజర్వాయర్ జలాశయ పరిధిలో గల చీరవంచలో ఫిషిన్ ఫార్మ్ ఇండియా వారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ ను యూనిట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేశారు. రిజర్వాయర్ లో వృత్తాకార, పది 10 మీటర్ల డయా సర్క్యులర్ బోనులు, ఎనిమిది 5%ఇ%5 మీటర్ల సైజు గల కేజ్ కల్చర్ ను యూనిట్లను ఏర్పాటు చేసి, దానిలో దాదాపు 4.2 లక్షల విత్తనాలను నిల్వ చేశారు. ప్రస్తుత మీడ్ మానేర్ రిజర్వాయర్ నీటి మట్టం తగ్గుముఖం పడుతుందని,

ఎక్కువ పంజారాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని, ప్రస్తుత నీటి మట్టం 8 టిఎంసిలు మాత్రమే ఉన్నందున వేసవి కాలం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరిన్ని హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉన్నదని, ఫిషిన్ ఫాం ప్రైవేట్ లిమిటెడ్ వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మిడ్ మానేర్ రిజర్వాయర్ లో నీరు ఎక్కువ కాలం, అధిక లోతు ఉండి ఇతర జలచరాల భద్రతకు భంగం కాకుండా ఉండే అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం,రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ లు




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 10** ఏఐసీసీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి మండలంలోని కన్నేపల్లి, గూడెం,నంబాల గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్,ఈ కార్యక్రమం దండేపల్లి మండల ఇంచార్జీ రామగిరి బానేష్,జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు,ఎంపీటీసీలు తోట మోహన్,ముత్యాల శ్రీనివాస్,ముత్తె నారాయణ,బొడ్డు కమలాకర్,కంది సతీష్,ఆకుల తిరుపతి,గోపతి పుష్పలత, పోతరాజు శ్రీనివాస్,కద్దల లచ్చన్న,తోట రాజయ్య,గోపతి రాకేష్,మండల నాయకులు, మహిళా నాయకురాలు, గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ కు భారత్ షాక్...

మొదటి పేజీ తరువాయి

భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పిన ప్రకారం.. బంగ్లాదేశ్ కు ఈ సదుపాయం ఉండడంతో ఆ దేశం ఎగుమతుల కారణంగా భారత దేశంలోని విమానాశ్రయాలు, ఓడరేవులు అధిక రద్దీ సమస్య ఎదురవుతోంది. దీని వల్ల సరుకు రవాణాలో ఆలస్యం ఏర్పడుతున్నది. దీంతో పాటు భారత ఎగుమతుల వ్యయం కూడా పెరుగుతోంది. ఈ రద్దీ భారత ఎగుమతులకు ఆటంకంగా మారడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.అయితే ఈ నిర్ణయం వెనుక రాజకీయ పూర్వాపరాలు కూడా ఉన్నాయని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ ఇటీవల చైనాలో పర్యటించారు. ఆ సందర్భంగా భారత ఈశాన్య ప్రాంతాన్ని ల్యాండ్‌లాక్డ్ ప్రాంతంగా వ్యాఖ్యానిస్తూ, ఆ ప్రాంతంలో చైనా ఆర్థిక ప్రభావాన్ని విస్తరించాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయని, అందుకే ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసిందని విశ్లేషకులు అంటున్నారు.భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయం బంగ్లాదేశ్ ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా అక్కడి రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ దీనివల్ల గణనీయంగా నష్టపోవచ్చని అంచనా. ఈ సదుపాయం లేకపోవడం వల్ల బంగ్లాదేశ్ ఎగుమతిదారులు రవాణా ఆలస్యాలు, అధిక ఖర్చులు, వ్యాపారంలో అనిశ్చితి వంటి సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా నేపాల్, భూటాన్, మయన్మార్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ చేస్తున్న వ్యాపారం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే అమెరికా విధించిన అధిక సుంకాల వల్ల ఇబ్బందుల్లో ఉన్న బంగ్లాదేశ్‌కు ఇది మరో పెద్ద ఆర్థిక సమస్యగా మారింది.ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఈశాన్య భారత భద్రతను పరిరక్షించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధతను చాటుతుందని అన్నారు. బంగ్లాదేశ్ ట్రాన్స్‌షిప్‌మెంట్ రద్దు నిర్ణయాన్ని భారత దుస్తుల పరిశ్రమ కూడా స్వాగతించింది. అయితే ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం రద్దు కావడం వల్ల భారత్ ? బంగ్లాదేశ్ వాణిజ్య సంబంధాలపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. ఇది రెండు దేశాల మధ్య ఉనికిలో ఉన్న దౌత్య సంబంధాలలో ఉద్రిక్తతలను ప్రతిబింబిస్తుంది. ఇకపై బంగ్లాదేశ్ తమ ఎగుమతుల కోసం కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఏర్పడినంది.

# పీడిత జనబాంధవుడు జ్యోతిరావు ఫూలే

భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా"" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, ""గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు ఫూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు ఫూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు ఫూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన ఫూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి ఫూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన ఫూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ః52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా ఫూలే వితంతువుల అనాధ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు.1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు.1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, ఫూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు.1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించారు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని ఫూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. ఫూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడు వాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లపులింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. ఫూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య ఫూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింప జేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్థిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. ఫూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు ఫూలే వాదనను సమర్థించింది. తద్వారా ఫూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేడ్కర్ ప్రకటించారు. ఫూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ ఫూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ ఫూలే మిగిలి పోనున్నారు.

# పార్కిన్సన్ సర్వసాధారణ వ్యాధి

18వ శతాబ్దంలో జేమ్స్ పార్కిన్‌సన్ అనే ఆంగ్లవైద్యుడు ఒళ్ళు ఒణుకు వ్యాధి అనే పేరుతో మొదట దీన్ని నిర్వచించిన కారణంగా పార్కిన్సన్స్ వ్యాధి అంటారు. ఈ వ్యాధి వేదకాలం లోనే ప్రస్తావించ బడింది. ఆయుర్వేద సంహితలో అంటే ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రంలో ఈ వ్యాధి, దాని లక్షణాలు, చికిత్స పేర్కొన బడ్డాయి. నాటి వైద్యశాస్త్ర నిపుణులు దీన్ని కంపవాత మన్నారు. 2500 సంవత్సరాలకు పూర్వమే నైజింగ్ అనే చైనా వైద్యశాస్త్రంలో దీని గురించిన ప్రస్తావన వుంది. కంపవాతం ఆయుర్వేద రీత్యా ఒక నరాల జబ్బు. ఈ వ్యాధి సోకిన మనిషి కదలికలో వ్యత్యాసం కనిపిస్తుంది. కూర్చొని, పడుకొని ఉన్నంతసేపూ బాగుంటాడు. కాని లేచి నిలబడి కదలబోతే శరీరం వణికి ఇటూ అటూ కదిలి పోతూ పడిపోతుంటాడు. పార్కిన్సన్ వ్యాధిని ఇప్పటికీ కారణం తెలియని వ్యాధిగానే పరిగణిస్తున్నారు. జన్యుపరంగా, పర్యావరణ కారణాలవల్ల ఈ వ్యాధి వస్తుంది. పర్యావరణ కాలుష్యం విషపదార్థాలు, ఎరువులు, డ్రగ్స్ (యాంటీ సైకోటిక్, వాంతి వచ్చే మందులు) తయారీ, తరచుగా తలనొప్పి తదితర కారణాలతో పార్కిన్సన్ వ్యాధి ముడిపడి ఉంది.

మెదడులో ఉత్పన్నమయ్యే డోపమైన్ కణాలు తగ్గిన పక్షంలో ఈ వ్యాధి వచ్చినట్టు నిర్ధారణ చేసుకోవచ్చు.

ప్రొటీనోపతి (ప్రోటీన్లకు సంబంధించిన రుగ్మత) వల్ల పార్కిన్సన్ వ్యాధివచ్చే అవకాశముంది. పార్కిన్సన్ వ్యాధి సర్వసాధారణ వ్యాధి. ఇది సమాజంలో ప్రబలంగా ఉంది. 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు ఇది వస్తుంది.

దీన్ని వృద్ధాప్యంలో వచ్చే అంగవైకల్య వ్యాధిగా పరిగణిస్తారు. "వణుకుడు రోగం" లేక "పార్కిన్సన్స్ వ్యాధి" నాడీ కణాలను (నరాల కణాలను) దెబ్బ తీయడం ద్వారా ప్రగతిశీల మెదడు దెబ్బకు దారితీస్తుంది. 'డోపమైన్' అని పలవబడే న్యూరోట్రాన్స్మిటర్ ద్వారా మెదడు అంతటా సంకేతాలు ప్రసరించే బాధ్యత ఈ నాడీ కణాలదే. సాధారణ పరిస్థితులలో, మృదువైన, సమతుల్య కండరాల సమన్వయాన్ని డోపమైన్ సహాయంతో సాధించవచ్చు. ఈ డోపామైన్ అనే ఈ న్యూరోట్రాన్స్మిటర్ లేకపోవడం మూలంగానే "పార్కిన్సన్స్ వ్యాధి" లేక వణుకుడు రోగం మనుషుల్లో సంభవిస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధి యొక్క ప్రారంభ మరియు అత్యంత సాధారణ లక్షణాలు శరీరంలోని అవయవాల్లోని ఎదో ఒక భాగంలో... చేతులు లేదా కాళ్ళు లేదా దవడ లోనైనా, వణుకుడు రావడం.

చేయి విశ్రాంతి దశలో ఉన్నప్పుడు ప్రకంపన లేదా వణుకు సాధారణంగా గుర్తించ బడుతుంది, సాధారణంగా చూపుడు వేలుకు వ్యతిరేకంగా బొటనవేలు యొక్క కదలికను చూడవచ్చు. దీని రెండవ లక్షణం సాధారణంగా కండరాల పెడసరం లేదా కండరాలు బిగదీయడం. మనిషి స్వేచ్ఛా చలన వలయాల్ని కుంటుపరుస్తూ (పరిమితం చేస్తూ) అనియంత్రితమైన కండరాల పెడసరం లేక కండరాలు పట్టేయడ మనేది వణుకుడు వ్యాధి లక్షణం. వ్యాధికి గురైన వ్యక్తులు చేపట్టిన ఏదైనా పనియొక్క వేగంలో క్రమమైన తగ్గుదలను చూపుతారు. స్నానం లేదా తినడం వంటి సాధారణ కార్యకలాపాల్ని పూర్తి చేయడంలో కూడా వీళ్ళు అసాధారణంగా ఎక్కువసేపు తీసుకోవాల్సి వస్తుంది.

సాపేక్షంగా అరుదుగా ఉండే లక్షణాలలో భయము, చొంగ కార్చడం, చర్మ సమస్యలు, మూత్ర సమస్యలు, లైంగిక అసమర్థత ఉంటాయి. వ్యాధి బాధితుడి వణుకుడు గణనీయంగా సదరు వ్యక్తి మాటల్ని మరియు చేతివ్రాతను దెబ్బ తీస్తుంది. వణుకుడు రోగానికి సంభావ్య కారణాలను గుర్తించడానికి పరిశోధన కొనసాగుతున్నప్పటికీ, అదిప్పటికీ తెలియదు. జన్యు కారకాలు మరియు కొన్ని పర్యావరణ పరిస్థితుల్ని వణుకుడు జబ్బుకు ప్రమాద కారకాలుగా భావిస్తారు. పార్కిన్సన్స్ వ్యాధిని అభివృద్ధి చేయడంలో జన్యు పరివర్తనలు ప్రమాద కారకంగా గుర్తించ బడ్డాయి, యాంటిసైకోటిక్ ఔషధాలను సేవించే వ్యక్తులు లేదా మెదడు అనారోగ్యంతో బాధపడుతున్న వారిలో లేదా గతంలో స్ట్రోక్ లకు గురై బాధపడుతున్న వ్యక్తులకు వణుకుడు రోగం సంభవించ వచ్చునని భావించ బడుతోంది. పరిస్థితిని నిర్ధారించడానికి నిర్దిష్ట రక్తం లేదా ప్రయోగశాల పరిశోధన లేనందున పార్కిన్సన్స్ వ్యాధి నిర్ధారణను గందరగోళంగా చెప్పవచ్చు. అంతే కాకుండా, లక్షణాలు తరచూ కీళ్ళ అసాధారణతలు లేదా విటమిన్ లోపాల వంటి ఇతర రుగ్మతలను అనుకరిస్తాయి. ఒక అర్హత కలిగిన న్యూరాలజిస్ట్ తో సలహా, సంప్రదింపులు తీసుకోవాలి. ఈ న్యూరాలజిస్ట్ కొంతకాలం పాటు లక్షణాలను పరిశీలించి, వ్యాధి పురోగతిని ఆపడమే లేక నియంత్రించడమో చేయగలరు. చికిత్సకు సంబంధించినంత వరకు, 'డోపమైన్' లోప పరిస్థితికి వివిధ రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ఈ మందులు వ్యాధికి గురైన మెదడు బాగాలను ప్రేరేపించడం ద్వారా పని చేస్తాయి.

అయితే, దీర్ఘకాలిక దశలో, ఈ మందులు దుష్ప్రభావాలను చూపుతాయి. మందులు వ్యాధి లక్షణాలను నియంత్రించ లేకుంటే, శస్త్రచికిత్స అవసరం కావచ్చు.

మెదడును ప్రేరేపించటానికి ఎలక్ట్రోడ్లు ఉపయోగించడం ఇందులో జరుగుతుంది, ఇలా చేయడం ద్వారా వణుకుడ్ని ప్రేరేపించడానికి దారితీసే ప్రేరణల్ని అడ్డుకోవడం జరుగుతుంది. పార్కిన్సన్స్ వ్యాధి ఒక ప్రగతిశీల రుగ్మత. ఈ రుగ్మతకు ఖచ్చితమైన నివారణ లేదు. మానసిక ఆరోగ్యాన్ని, శారీరక చర్యల్ని చేపట్టే సామర్థ్యాన్ని కాపాడు కోవడమే ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల దీర్ఘకాలిక లక్ష్యాలుగా ఉండాలి.

# సృష్టికి మూలం అమ్మతనం

ఆడజన్మకు సార్థకత అమ్మతనం. కళ్ల ముందు నడిచే దైవం అమ్మ. పునర్జన్మను పొందినమరో బిడ్డకు ప్రాణం పోసే అమ్మతనం మహిళలకు దేవుడిచ్చిన అపూర్వ అవకాశం. మాతృత్వం ఓ అద్భుత దైవకార్యంతో సమానం. అమ్మకావడం స్త్రీకి తక్కిన అపురూపవరం. అత్యంత శక్తివంతమైన మాతృత్వం ఓ పరమ పవిత్ర కార్యం. ప్రాణాపాయం ఉంటుందని తెలిసి కూడా అమ్మతనమనే పేరును తెచ్చుకోవడానికి తాను గర్భిణిగా నవమాసాలు బిడ్డను మోసి, ప్రసవ వేదనను సంతోషంగా భరించి, కేరు కేరను ఏడ్చే నవజాత శిశువు స్వరాన్ని వింటూ నొప్పులను మరిచి మురిసి పోతుంది అమ్మ అయిన అతివ. గర్భిణిగా, ప్రసవంలో, ప్రసవానంతరం కూడా తల్లికి సురక్షిత ఆరోగ్యాన్ని అందించడం మన కనీస బాధ్యత అని గమనించిన "వైట్ రిబ్బన్ అలియెన్స్" సంస్థ చొరవతో ప్రతి ఏట 11 ఏప్రిల్ రోజున భారత దేశవ్యాప్తంగా "జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం (నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డే)" నిర్వహించడం 2003 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రేమ, త్యాగం, అవధులు లేని ధైర్యం అనే విలువలను ఇంధనాలుగా మలిచి మహిళ మాతృత్వాన్ని అనుభవిస్తుంది. మహాత్మాగాంధీ సతీమణి కస్తూర్బ గాంధీ జన్మదినం 11 ఏప్రిల్‌ను పురస్కరించుకొని జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం పాటించుట జరుగుతున్నది. 2025 జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం ఇతివృత్తంగా "మాతృ సంబంధ ఆరోగ్య సురక్ష సమానత్వం : ఏ తల్లిని వదల వద్దు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో భారతీయ మహిళలు లేదా తల్లులు ప్రమాదకర వాతావరణాల్లో జీవితాలను గడుపుతున్నారని, ప్రపంచ గర్భిణీ మహిళల మరణాల్లో 15 శాతం వరకు భారతంలోనే జరుగుతున్నట్లు తేలడం విచారకరం. సాలీనా 44,000 మంది మహిళలు ప్రసవానికి ముందు, ప్రవ సమయంలో లేదా ప్రసవానంతరం సరైన వైద్య సేవలు అందని కారణంగా మరణిస్తున్నట్లు తెలుస్తున్నది. మన దేశ గర్భిణులు, ప్రసవ సమయంలో లేదా ప్రసవం తర్వాత తల్లులు 12 శాతం వరకు మరణిస్తున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త తల్లుల మరణాలు 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జరగడం గమనార్హం. 190 నుంచి 2015 వరకు 44 శాతం తల్లుల మరణాలు తగ్గడం, 2016 నుంచి 2030 వరకు ఒక లక్ష తల్లుల్లో 70 కన్న తక్కువ మరణాలు నమోదు అయ్యే విధంగా పలు కటుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. గ్రామీణ, పేద వర్గాలకు చెందిన మహిళలు అధికంగా ప్రమాదకర వాతావరణాల్లో బతుకులు ఈడ్చడం జరుగుతున్నది.

గర్భిణులు, ప్రసవ సమయం, ప్రసవానంతరం తల్లి, బిడ్డ సురక్షకు నాణ్యమైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. ఈ విధులకు సుశిక్షితులైన వైద్య సిబ్బందిని నియమించడం ప్రభుత్వాల కనీస కర్తవ్యం. మాతాశిశు సంక్షేమమే రేపటి ఆరోగ్యవంతమైన పౌర సమాజ స్థాపనకు పునాదులుగా తీసుకోవాలి. అమ్మతనం అమృత భావం. శిశువుకు తెలిసిన తొలి దైవం కన్న తల్లి మాత్రమే. ఇంట్లో కొలువైన అమాయక బాధ్యతగల ప్రేమ మూర్తి అమ్మ మాత్రమే. మాతృత్వం కోసం పరితపించే మహిళ నుంచి ప్రసవానంతర తల్లి వరకు అన్ని దశల్లో మాతృ శిశు ఆరోగ్యాన్ని బలపరచడం మన కనీస బాధ్యత. అమ్మతనం పట్ల అవగాహన, తల్లులు లేదా గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రసవ సమయ సవాళ్లను అధిగమించడం, సురక్షిత ప్రసవం, ప్రసవానంతర చర్యలు తీసుకోవడం లాంటి అంశాలే కేంద్రంగా జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం కొనసాగాలి. అమ్మ లేని తనువు లేదు. అమ్మ ప్రేమకు తత్సమాన బంధం లేదు. అమ్మ ద్వేషించే బిడ్డ ఉండదు. తల్లి పాసు రుచి చూడని తనువు లేదు. అమ్మను ప్రసవ సమయంలో కోల్పోయిన బిడ్డలంత దురదృష్టవంతులు లేరు. అమ్మ మనసు వెన్నంట మృదువు. అమ్మ ప్రేమ కలుషితం కాని అనుభవం. మాతృత్వానికి తలవంచి, అమ్మకు పాదాభివందనం చేసి,

## పాపం.. గంగరాజు...

## ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

అనంతపురం, ఏప్రిల్ 10, శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

## హనుమాన్ శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన సీపీ అనంద్

**ప్రజాబలం ప్రతినిధి:** సికింద్రాబాద్.. వీర హనుమాన్ విజయ శోభాయాత్ర రహదారి మార్గాన్ని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ హిందూ ధార్మిక సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. గౌలిగూడ నుండి తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం వరకు జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్రస్థాయి వి.హెచ్.పి, బజరంగ్దళ్ నాయకులతో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాడ్ బండ్ వద్ద శోభాయాత్ర పూర్తి కానున్న నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు చేశారు.గత సంవత్సరం జరిగిన లోటుపాట్లను సరి చేసుకుంటూ ఈ ఏడాది శోభయాత్ర విజయవంతం అయ్యేవిధంగా కృషి చేస్తామని నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు.రహదారుల మరమ్మతులు, మంచినీటి సౌకర్యం తో పాటు పలు అంశాలపై సూచనలు చేశామని పేర్కొన్నారు. సైబరాబాద్,రాచకొండ కమిషనరేట్ పరిధిలో 42 ర్యాలీలు శోభాయాత్రలో కలుస్తాయన్నారు.

సమయపాలన పాటిస్తూ శోభాయాత్రను విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

గౌలిగూడ నుండి మొదలయ్యే శోభాయాత్రకు దాదాపు 17వేల మందితో పాటు 3000 మంది పోలీసు అధికారులతో పర్యవేక్షణ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.నిర్వాహకులతో శోభాయాత్ర విషయంలో అన్ని విషయాలు చర్చించాము. ఈ ఏడాది ఘనంగా శోభయాత్ర విజయవంతం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

విజయవాడ, ఏప్రిల్ 10, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ధి జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ
# రెండు పార్టీల్లోనూ ప్రచారం

తిరుపతి, ఏప్రిల్ 10, ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.

రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు.

ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# కొత్త డీజీపీ ఎవరు...

విజయవాడ, ఏప్రిల్ 10, ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాఠి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ఇంటర్ లో ఎంబైపీసీ...

విజయవాడ, ఏప్రిల్ 10, టెన్త్ పూర్తిచేసుకొని ఇంటర్మీడియట్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ వంటి కోర్సులు ఇప్పటి వరకు ఏపీలో అందుబాటులో ఉన్నాయి. కానీ, ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను ప్రభుత్వం తీసుకొచ్చింది.పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థుల్లో సైన్స్, మెడిసిన్ పై ఆసక్తి ఉన్నవాళ్లు బైసీపీ గ్రూపును, గణితం, ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంపీసీ గ్రూపును ఎంచుకుంటుంటారు. మ్యాథ్స్, బయాలజీ కలిపి చదవాలనుకుంటే అందుకు సంబంధించిన గ్రూపు ఎక్కువగా కాలేజీల్లో అందుబాటులో ఉండేది కాదు. దీంతో విద్యార్థులు ఎక్కువగా బైసీపీ, ఎంపీసీ గ్రూపుల్లోనే చేరుతూ ఇంటర్ తరువాత ఆ గ్రూపులకు సంబంధించిన విభాగాల్లోకి వెళ్తుంటారు. కానీ, సైన్స్ తోపాటు మ్యాథ్స్ పై ఆసక్తి ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో కొత్తగా ఎంబైసీపీ గ్రూపును అందుబాటులోకి తెచ్చింది.ప్రస్తుతం ఎంపీసీ చదివితే.. ఇంటర్ తర్వాత దానికి తగ్గట్టుగా ఇంజినీరింగ్ వంటి కెరీర్ అవకాశాలే ఎంచుకునే వీలుంది. బైపీసీ చదివితే వైద్యం, ఫార్మసీ వంటి రంగాలవైపు వెళ్లవచ్చు. ఎంబైపీసీ చదివితే విద్యార్థులు గణితం, జీవశాస్త్రం రెండింటిలోనూ పట్టు పెంచుకుంటే ఇంటర్ తరువాత వారికి నచ్చిన విధంగా కెరీర్ ను మల్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.ఎంబైపీసీ (మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ) గ్రూపును ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు వర్తింపజేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులకు ఇంటర్ తరువాత వారికి నచ్చి విధంగా కెరీర్ అవకాశాలను మెరుగుపర్చేందుకు ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృతికా శుక్లా తెలిపారు. ఇంటర్ లో ఎంబైపీసీ గ్రూపు తీసుకోవటం ద్వారా జేఈఈ లేదా నీట్ లలో ఏదో ఒకటి.. లేదంటే రెండూ రాయొచ్చునని.. తద్వారా విద్యార్థులు ఇంటర్ తరువాత వారికి ఆసక్తికి తగ్గట్టుగా కెరీర్ మలచుకోవచ్చునని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఎన్ని కాలేజీల్లో ఈ గ్రూపును అమలు చేస్తారనేది స్పష్టత లేదని, అందుకు తగిన విధంగా ప్యాకల్టీలను సమకూర్చడం కూడా ముఖ్యమని.. లేదంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు విద్యావేత్తలను అభిప్రాయ పడుతున్నారు

# ఒంటిమిట్ట రాముడి కళ్యాణానికి అంతా సిద్ధం

కడప, ఏప్రిల్ 10, కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులకోసం లడ్డూలు సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఏప్రిల్ 6న ప్రారంభమైన శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. రామచంద్రుడి కల్యాణాన్ని చూసి తరించేందుకు భారీగా భక్తులు తరలివస్తారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ. ఈ మేరకు తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో ఏప్రిల్ 09 బుధవారం రోజు శ్రీవారి సేవకుల సాయంతో లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఒఖా బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలేశుడి సేవకులు 70 వేల లడ్డూలు ప్యాకింగ్ చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం కోదండరాముడు నవనీత కృష్ణాలంకారంలో ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7:30కు మొదలైన స్వామివారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్త జన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో మధ్య భక్తుల కీర్తనలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తులు కోదండరాముడి కృపకు పాత్రులయ్యారు. కృష్ణుడి అలంకారంలో ఉన్నందున రామచంద్రుడు వెన్న కుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఏటా నవమి రోజు మధ్యాహ్నం నిర్వహించే కల్యాణం తాను చూడలేకపోతున్నానని బాధపడిన చంద్రుడికి శ్రీరాముడు మాటిచ్చాడని.. అందుకే ఒంటిమిట్టలో పున్నమి కాంతుల్లో కల్యాణం జరుగుతుందని కథనం.చంద్రవంశానికి చెందిన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా రాత్రిపేట కల్యాణం జరిపించే ఆచారాన్ని అనుసరిస్తున్నారని మరో కథనం. కారణాలు ఏమైనా కానీ ఇతర వైష్ణవ ఆలయాలకు భిన్నంగా ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ వేడుక పున్నమి కాంతుల్లో జరగడం ప్రత్యేకం. సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లే దారిలో జాంబవంతుడు ఎదురయ్యాడు. అప్పటికి ఇంకా హనుమంతుడిని కలవలేదు రాముడు. మార్గ మధ్యలో ఓ కొండపై ఆశ్రమం నిర్మించి రామతారక మంత్రాన్ని జపిస్తూ తపస్సు ఆచరిస్తూ కనిపించాడు జాంబవంతుడు. ఆ ఎదురుగా ఉన్న మరో గుట్టపై నుంచి కనిపించి వరాలు ప్రసాదించాడు శ్రీరాముడు. అప్పుడు రామభక్తితో సీతారామలక్ష్మణ మూర్తులను ఒకే శిలపై మలిచి ఇక్కడ ప్రతిష్ఠించాడు జాంబవంతుడు. ఎందుకే ఈ ప్రాంతాన్ని ఏకశిలా నగరం అని కూడా పిలుస్తారు. అందుకే ప్రతి రామాలయంలో ఉండే ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. ఈ క్షేత్రంలోనే పోతన భాగవతాన్ని అనువదించాడని చెబుతారు.ఇంకో కథనం ప్రకారం ఒంటిమిట్ట 1340లో అరణ్య ప్రాంతంగా ఉండేది. అక్కడ కేవలం మృకుండ మహర్షి ఆశ్రమం మాత్రమే ఉండేది. అక్కడికి వచ్చిన రాజా కంపరాయులుకు బోయ నాయకులైన ఒంటడు?మిట్టడు ఇద్దరూ అక్కడున్న రామతీర్థంలో నీటిని ఇచ్చి దాహం తీర్చారు. ఆ తర్వాత ఉపచారాలు చేశారు. అప్పటికే శిథిలమైన ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలా వారి కోరిక మేరకు రాజా కంపరాయలు ఆలయ అభివృద్ధితో పాటూ చెరువు నిర్మాణం కూడా తలపెట్టారు. ఆ బాధ్యతను ఒంటడు, మిట్టడుకి అప్పగించారు. వారిద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఒంటిమిట్ట అనే పేరొచ్చిందని కూడా చెబుతారు.

# అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

విజయవాడ, ఏప్రిల్ 10, ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోంది. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుంది. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోంది. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కల్పిస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదలిక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి- హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోం శాఖను ఆదేశించింది. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోంది. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోంది.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉంది.

ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం.

కీలక రైల్వే ప్రాజెక్టుకు ఆమోదం

ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్‌కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.1,332 కోట్లతో తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పింది. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్‌గా మారిపోయింది. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బందికరంగా మారింది. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు-రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే లైన్‌ను డబుల్ ట్రాక్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డబ్లింగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు. ఏడాదికి 4 మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుంది. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే పలు ప్రాంతీయ అభివృద్ధి పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజన్ పాలన విజయాన్ని ప్రతిబింబిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

# ఆరుగంటల్లో హట్సుషిమా
# రైల్వే స్టేషన్ నిర్మాణం

టోక్యో, ఏప్రిల్ 10, (న్యూస్ పల్స్) టెక్నాలజీ విషయంలో జపాన్‌ను మించిన దేశం లేదంటే అతిశయోక్తి కాదు. వాళ్లు చేసే ప్రతి పని ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తుంది. తాజాగా జపాన్ మరో సంచలనానికి తెరతీసింది. కేవలం ఆరు గంటల్లో హట్సుషిమా రైల్వే స్టేషన్‌ను 3ఆ ప్రింటింగ్‌తో నిర్మించి అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇది కలలో కూడా ఊహించలేని విషయం.. కానీ జపాన్ దీన్ని నిజం చేసి చూపించిందిజపాన్‌లోని వకాయామా ప్రాంతంలోని అరిడా నగరంలో ఉన్న హట్సుషిమా స్టేషన్ ఈ అద్భుతానికి వేదికగా మారింది. 1948లో నిర్మించిన ఒక చిన్నపాటి చెక్క స్టేషన్ ఇది. ప్రతిరోజూ దాదాపు 530 మంది ప్రయాణికులు ఇక్కడి నుండి రాకపోకలు సాగిస్తుంటారు. కాలం గడుస్తున్న కొద్దీ స్టేషన్ పాతబడిపోవడంతో, దాని స్థానంలో కొత్త స్టేషన్‌ను నిర్మించాలని వెస్ట్ జపాన్ రైల్వే నిర్ణయించింది.ఈ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే బాధ్యతను సావతీవనిటతిలీ అనే వినూత్న నిర్మాణ సంస్థకు అప్పగించారు. సమయం చాలా తక్కువగా ఉండటంతో, సావతీవనిటతిలీ ఇంజనీర్లు ఒక తెలివైన ప్రణాళికను రూపొందించారు. నైరుతి క్యుషు ద్వీపంలోని ఒక ప్రత్యేక ఫ్యాక్టరీలో 3ఆ ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి స్టేషన్ వివిధ భాగాలను ముందుగానే తయారు చేశారు. ఈ భాగాలకు కాంక్రీట్ పూతలను కూడా అందించారు. ఇలా అన్ని భాగాలను సిద్ధం చేయడానికి దాదాపు వారం రోజుల సమయం పట్టింది.ఆ తర్వాత, మార్చి 24న ఈ భారీ భాగాలన్నింటినీ లారీలపై దాదాపు 500 మైళ్ల దూరం రవాణా చేసి హట్సుషిమా స్టేషన్‌కు చేర్చారు. రాత్రిపూట రైళ్ల రాకపోకలు ఉండవనే విషయాన్ని తెలివిగా ఉపయోగించుకున్నారు. చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరిన వెంటనే, అంటే రాత్రి 11:57 గంటలకు నిర్మాణ పనులు మొదలుపెట్టారు. అబ్బురం కలిగించే విషయం ఏమిటంటే, కేవలం ఆరు గంటల కంటే తక్కువ సమయంలో అంటే తెల్లవారుజామున 5:45 గంటలకు మొదటి రైలు వచ్చే సమయానికి ఒక కొత్త, మెరిసే రైల్వే స్టేషన్ సిద్ధమైపోయింది.

అయితే, టికెట్ మెషిన్‌లు, ట్రాన్స్‌పోర్టేషన్ కార్డ్ రీడర్‌లను అమర్చడం వంటి కొన్ని చిన్న పనులు ఇంకా మిగిలి ఉన్నాయి. వెస్ట్ జపాన్ రైల్వే అధికారులు తెలిపిన ప్రకారం, జూలై నాటికి ఈ స్టేషన్ కోసం ఒక కొత్త భవనాన్ని కూడా నిర్మించనున్నారు. ఇంత తక్కువ సమయంలో, ఇంతటి అద్భుతమైన నిర్మాణం కేవలం జపాన్ వంటి టెక్నాలజీ దిగ్గజానికి మాత్రమే సాధ్యమవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# సత్యవేడు పంచాయితీ తీరేదెన్నడూ...

తిరుపతి, ఏప్రిల్ 10, చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడంలేదు. గతంలో వీడియోలతో అడ్డంగా బుక్ అయిన టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ అధిష్టానం బహిష్కరణ వేటు వేయడంతో?అక్కడ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందట. అయితే ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఇవాళో..రేపో తనపై విధించిన బహిష్కరణ వేటును ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట. అందుకే పార్టీ కార్యక్రమాల్లో తనకు తానుగా పాల్గొంటున్నారన్న చర్చ జరుగుతోంది. కానీ పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం కొనసాగుతోందట.

ఎమ్మెల్యే ఆదిమూలం నాయకత్వంలో పనిచేయాలో, వద్దో ఎటూ తేల్చుకోలేక పార్టీ కేడర్ సతమతమవుతోందన్న టాక్ విన్పిస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పంచాయితీ ఏంటో మీరే చూడండి.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. పదేళ్ల తర్వాత మొన్నటి ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో వీడియోలో కనిపించి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో నియోజకవర్గంలో వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన టిడిపి అధిష్టానం..ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.సత్యవేడు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయనకు వైసిపి అధిష్టానం సత్యవేడు అసెంబ్లీ టికెట్ కాకుండా తిరుపతి ఎంపీ స్థానం కేటాయించడంతో ఆయన అలక బూనారు. తిరుపతి ఎంపీగా పోటీ చేయడం ఇష్టంలేక ఏకంగా పార్టీనే వదిలి టిడిపిలో చేరారు. టిడిపి నుంచి సత్యవేడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ వ్యవహారం తర్వాత సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. త్వరలోనే కొత్త ఇంచార్జిని నియమిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించినా?ఇప్పటివరకు అది కార్యరూపం రూపం దాల్చలేదు. దీంతో ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక సత్యవేడు తెలుగు తమ్ముళ్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.ఇదిలా ఉండే, పార్టీ వేటు తర్వాత కొద్దిరోజుల పాటు కేవలం ఇంటికే పరిమితం అయిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇప్పుడు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారట. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఎయిర్ పోర్టులో వారిని కలుస్తున్నారని తెలుగు తమ్ముళ్లలో టాక్ విన్పిస్తోంది. త్వరలోనే తనపై విధించిన బహిష్కరణ వేటు ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.ఈ విషయంలో పార్టీ అధిష్టానంలో మాత్రం ఇంకా ఊగిసలాటే కనిపిస్తుందన్న వాదన విన్పిస్తోంది. ఎమ్మెల్యే ఆదిమూలంపై ఇంకా సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది. ఈ వ్యవహారం ఇలా ఉంటే సత్యవేడు టిడిపి నేతలు మాత్రం ఇదెక్కడి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారంట. పనుల కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలా, వద్దా అని తేల్చుకోలేకపోతున్నారని సమాచారం.

పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ను సైతం నియమించకపోవడంతో ఇక్కడ అంతా గందరగోళ వాతావరణమే కన్పిస్తోంది. ఎవరినో ఒకరిని ఇన్చార్జ్ గా అయినా వేయండి లేదా ఆదిమూలంపై సస్పెన్షన్ను ఎత్తివేయండి అంటూ సత్యవేడు తెలుగు తమ్ముళ్లు నిలదీస్తున్నారని సమాచారం.ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో బయట వ్యక్తుల అజమాయిషీ నియోజకవర్గంలో పెరిగిందని అక్కడి తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. గంగా ప్రసాద్ అనే సీనియర్ టిడిపి నేత పార్టీ తరపున నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉంటున్నారట. ఆయన కనుసన్నల్లోనే సత్యవేడు నియోకజవర్గానికి సంబంధించిన పార్టీ వ్యవహారాలన్నీ కొనసాగుతున్నాయట.ఆయన ద్వారా నియోజకవర్గ పార్టీ ఇంన్చార్జి పదవి దక్కించుకునేందుకు చాలామంది స్థానిక నేతలు ఆయన వద్దకు క్యూ కడుతున్నారని తెలుస్తోంది. అయితే నియోజకవర్గంలోనూ గంగా ప్రసాద్ కు వ్యతిరేకవర్గం కూడా తయారైందట. మొన్నటి ఎన్నికల ముందు వరకు సత్యవేడు టిడిపి ఇంన్చార్జిగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే హేమలత సైతం ఇప్పుడు మళ్లీ ఇంన్చార్జి పదవిని ఆశిస్తున్నారన్న టాక్ నియోజకవర్గంలో కోడై కూస్తోందట. మొత్తం మీద సత్యవేడు నియోజకవర్గం విషయంలో ఆచితూచి వ్యవహరించాలని పార్టీ అధిష్టానం భావిస్తుండగా..లోకల్ కేడర్ మాత్రం ఈ తలనొప్పికి ఫుల్ స్టాప్ పడేదెప్పుడని ఎదురుచూస్తున్నారంట.

# భారత్-అమెరికా కొత్త ఫార్ములా

టారిఫ్స్.. ప్రపంచ వ్యాప్తంగా కల్లోలం సృష్టిస్తున్న వన్ అండ్ ఓన్లీ వర్డ్ ఇది. ట్రంప్ యాక్షన్‌కు చైనా వంటి దేశాలు ప్రతీకారానికి దిగడం ప్రపంచాన్ని కలవరపెడుతోంది. ఈ వాణిజ్య యుద్ధం.. ఎక్కడ ఆర్థిక మాంద్యంగా మారుతుందో అన్న ఆందోళనలే చాలా దేశాల్లో కనిపిస్తున్నాయి. మరి డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్‌పై భారత్ రియాక్షన్ ఏంటి?.. చైనా చేసినట్టు ప్రతీకార పన్నులకు దిగుతుందా? లేక ట్రంప్‌కు తలవంచి సర్దుకుపోతుందా? అంటే ఈ రెండూ కాదు.. అంతకుమించిన ఫార్ములాను తెరపైకి తెచ్చింది. ఆ ఫార్ములా కనుక వర్కౌట్ అయితే ట్రంప్ టారిఫ్స్ ప్రభావం మన దేశంపై ఉండకపోగా.. వాణిజ్యంలో సరికొత్త లక్ష్యాలను చేరుకోవడం ఈజీ అవుతుంది. పైగా ఆ ఫార్ములాను జైశంకర్ హ్యాండిల్ చేస్తున్నారు. కాబట్టి ఫెయిల్ అయ్యే ఛాన్స్ కూడా ఉండకపోవచ్చు. ఇంతకూ, ట్రంప్ టారిఫ్స్ టెర్రర్ పుట్టిస్తున్న వేళ.. భారత్-అమెరికా అమలు చేయబోతున్న ఫార్ములా ఏంటి 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దండెత్తింది. అప్పుడు ప్రపంచం రెండుగా చీలింది. ఉక్రెయిన్, రష్యాలో ఎవరు ఎవరివైపు అనే ప్రశ్న తలెత్తింది. కొన్నిదేశాలు ఉక్రెయిన్ వైపు నిలిస్తే.. మరి కొన్ని దేశాలు రష్యా వైపు నిలబడ్డాయి. భారత్ మాత్రం ఎవరివైపూ నిలబడలేదు. తన సిద్ధాంతం శాంతి మాత్రమే అని తేల్చి చెప్పింది. కీవ్‌వైపు నిలవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెచ్చినా డోంట్ కేర్ అంటూ..అదే మాటపై నిలబడింది. మొదట్లో భారత్ ధైర్యం ఏంటో ప్రపంచ దేశాలకు అర్థం కాలేదు. ఆ తర్వాత మాత్రం భారత్ నిర్ణయమే భేష్ అని ప్రపంచమే అంగీకరించింది. తొందర పడి ఏదో ఒక నిర్ణయం తీసు కుని, గుడ్డిగా ఎవరో ఒకరి పక్షాన నిలవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ప్రపంచానికి అర్థమైంది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్స్ విషయంలో కూడా భారత్ అంతే కూల్‌గా వ్యవహరిస్తోంది. 26శాతం టారిఫ్స్ ప్రకటించగానే తొందరపడి ప్రతీకార పన్నులు ప్రకటించలేదు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిం చింది. ఇప్పుడు ఆ మార్గాలే భారత్‌ను బెటర్ పొజిషన్‌లో నిలబెట్టబోతున్నాయి.ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ చేస్తున్న భిన్నమైన ఆలోచనలకు సాక్ష్యమే ఈ ట్వీట్. అగ్రరాజ్యంపై పరస్పర సుంకాలకు బదులుగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై మోడీ సర్కార్ దృష్టిసారించింది. దీనిపై ఇరుదేశాల విదేశాంగ మంత్రులు జైశంకర్, మార్కో రూబియో ఫోన్‌లో కీలక చర్చలు జరిపారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి త్వరగా ఆమోదం తెలపాలని ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చాయి. ఈ విషయాన్నే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సోషల్ మీడియాలో వెల్లడించారు. "అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో ఫోన్‌లో మాట్లాడా. ఇండో-పసిఫిక్, భారత ఉపఖండం, యూరప్, మధ్య ఆసియా, పశ్చిమాసియా, కరేబియన్‌లో నెలకొన్న పరిస్థితులపై చర్చలు సాగించాం. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా చేసుకోవాల్సిన ఆవశ్యకతపై ఏకాభిప్రాయానికి వచ్చాం. దీనిపై మరిన్ని సంప్రదింపులు కొనసాగించేందుకు ఎదురుచూస్తున్నాం అని జైశంకర్ రాసుకొచ్చారు.అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పూర్తయితే ట్రంప్ టారిఫ్స్.. మనకు వరంగా మారే అవకాశాలే అధికంగా ఉంటాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అంటే.. రెండు దేశాలు పరస్పర అంగీకారంతో దిగుమతులు, ఎగుమతులపై సుంకాలను తగ్గించే డీల్. దీని వల్ల వాణిజ్యానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. వివరంగా చెప్పాలంటే.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే, రెండువైపులా చాలా ఉత్పత్తులపై సుంకాలు తగ్గిపోతాయి, లేదంటే రద్దు అవుతాయి. కొన్ని ప్రత్యేక ఉత్పత్తులపై మాత్రమే సుంకాలు కొనసాగొచ్చు. దీని వల్ల భారత్, అమెరికా టారిఫ్ వార్ సమస్య పరిష్కారమవుతుంది. ఇకపై అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులు చౌకగా లభిస్తాయి. అదే విధంగా, భారత్ నుంచి అగ్రరాజ్యానికి ఎగుమతి చేసే ఉత్పత్తులు, సేవలు కూడా మరింత పోటీ ధరలతో అందుబాటులోకి వస్తాయి. దీని వలన భారతీయ తయారీ రంగం, సేవా రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశముంది. ఇప్పటికే మన దేశం.. ఆస్ట్రేలియా, మారిషస్, యూఏఈ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇక బ్రిటన్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఇజ్రాయెల్‌తో కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ దేశాల సంగతెలా ఉన్నా.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫైనల్ అయితే.. అది భారత్‌కు గేమ్ ఛేంజింగ్ మూమెంట్ అవుతుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. అందుకు చాలా బలమైన కారణాలున్నాయి.చైనా, యూరోపియన్ యూనియన్‌పై అమెరికా ఆర్థిక యుద్ధం చేస్తే, ఆ పరిణామం భారత్‌కు వరంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ ట్రేడ్ వార్ బడా సంస్థలు భారత్‌కు వచ్చేలా చేస్తుంది. చైనా ఆల్రెడీ.. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య యుద్ధంలో ఉంది. అటు యూరోపియన్ యూనియన్ కూడా చైనాకు ప్రత్యామ్నాయం కోసం భారత్‌తోనే సంప్రదింపులు చేస్తోంది. ఈ పరిణామాలు మన దేశ వాణిజ్యానికి కలిసొచ్చే అంశాలే. చైనాను మరిన్ని కష్టాల్లోకి నెట్టేయబోతోంది కూడా ఈ పరిణామాలే. ఓవరాల్‌గా ఒక్కటి మాత్రం నిజం.. సంక్షోభాలు ఎదురైనప్పుడు తొందరపాటు చర్యలతోకాక.. సామరస్యంగా నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు పాజిటివ్‌గా వస్తాయని భారత్ మరోసారి ప్రపంచానికి చాటబోతోంది.

# అక్రమ వలసదారుల ఆస్తులు జప్తు

వాషంగ్టన్, ఏప్రిల్ 10, (న్యూస్ పల్స్) గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంలో అగ్రరాజ్యం ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు డొనాల్డ్ ట్రంప్. ఆయన జనవరి 20, 2025న బాధ్యతలు చేపట్టారు. దూకుడైన పాలన, సంచలన నిర్ణయాలతో అటు అమెరికన్లను, ఇటు ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే వలసవాదులపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు.డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో స్వీయ బహిష్కరణ (సెల్ఫ్ డిపోర్టేషన్) ద్వారా దేశం వీడాలని, లేకుంటే రోజుకు దాదాపు రూ.86,000 జరిమానాతో పాటు ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. ఈ కథనం ట్రంప్ యంత్రాంగం యొక్క కొత్త విధానాలు, జరిమానా విధానం, సామాజిక-ఆర్థిక పరిణామాలను వివరిస్తుంది.హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అక్రమ వలసదారులను స్వీయ బహిష్కరణకు ప్రోత్సహించేందుకుహోమ్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా నమోదు చేసుకొని దేశం వీడితే సురక్షితమని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని అధికార ప్రతినిధి ట్రిసియా మెక్‌లిన్ వెల్లడించారు. మార్చి 31న సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేసిన , తనిఖీల్లో పట్టుబడితే సంపాదించిన ఆస్తులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ విధానం అక్రమ వలసదారుల్లో భయం కలిగించి, వారిని స్వచ్ఛందంగా దేశం వీడేలా చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది.ట్రంప్ పరిపాలన అక్రమ వలసదారులపై రోజుకు 998 డాలర్ల (సుమారు రూ.86 వేల) జరిమానా విధించే ఆదేశాలను జారీ చేసింది. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్‌లో నమోదు చేసుకొని దేశం వీడని వారిపై 1,000 నుంచి 5 వేల డాలర్ల వరకు జరిమానా విధించనున్నారు. ఈ జరిమానాలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, బహిష్కరణ ఆదేశాలను ఉల్లంఘించిన వారు భవిష్యత్తులో అమెరికాకు తిరిగి రావడానికి అవకాశం కోల్పోతారని స్పష్టం చేసింది. ఈ చర్యలు అక్రమ వలసలను నియంత్రించడంలో భాగమని ట్రంప్ యంత్రాంగం పేర్కొంటోంది.ఈ జరిమానా విధానం 1996లో తీసుకొచ్చిన ఇమిగ్రేషన్ చట్టంలో భాగం. ట్రంప్ తన మొదటి పరిపాలనలో (2017-2021) ఈ చట్టాన్ని అమలు చేసి, తొమ్మిది మంది అక్రమ వలసదారులపై జరిమానాలు విధించారు. అయితే, కొన్ని కేసుల్లో ఈ జరిమానాలు ఉపసంహరించబడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బైడెన్ పరిపాలన ఈ జరిమానా విధానాన్ని నిలిపివేసింది. ఇప్పుడు ట్రంప్ మళ్లీ ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఇమిగ్రేషన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ జరిమానాలు కోర్టులో సవాలు చేయడం సాధ్యమైనప్పటికీ, విజయం సాధించే అవకాశాలు తక్కువ. ఈ చర్యల ఉద్దేశం భయం కలిగించి వలసదారులను దేశం వీడేలా చేయడమేనని వారు అంచనా వేస్తున్నారు.ఈ కొత్త విధానాలు అమెరికాలోని అక్రమ వలసదారుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. అమెరికాలో సుమారు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు అంచనా. వీరిలో చాలా మంది స్థానిక ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు, ముఖ్యంగా వ్యవసాయం, నిర్మాణం, సేవా రంగాల్లో. భారీ జరిమానాలు, బహిష్కరణ భయం వల్ల వీరు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది, దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చు. అంతేకాక, ఈ చర్యలు మానవ హక్కులపై చర్చను రేకెత్తించాయి, వలసదారుల సమాజంలో భయాందోళనలను పెంచుతున్నాయి.ట్రంప్ యొక్క ఈ విధానాలు అంతర్జాతీయ సమాజంలోనూ చర్చనీయాంశంగా మారాయి. లాటిన్ అమెరికా, ఆసియా దేశాల నుంచి వచ్చిన వలసదారులు ఎక్కువగా ఉండటంతో, ఈ దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల రక్షణ కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, మెక్సికో వంటి దేశాలు బహిష్కరణకు గురైన వలసదారుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ విధానాలు మరింత కఠినతరం కావచ్చని, దీనివల్ల అమెరికా-ఇతర దేశాల మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం పడవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ట్రంప్ యంత్రాంగం అక్రమ వలసలపై చూపిస్తున్న ఈ దూకుడు విధానం దేశ భద్రత, చట్టపాలనను కాపాడేందుకని అధికారులు పేర్కొంటున్నప్పటికీ, దీని వెనుక రాజకీయ, సామాజిక ఉద్దేశాలు ఉన్నాయని విమర్శకులు అంటున్నారు. భారీ జరిమానాలు, ఆస్తుల జప్తు వంటి చర్యలు వలసదారులను భయపెట్టి స్వచ్ఛంద బహిష్కరణకు ఒత్తిడి చేసే వ్యూహంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ విధానాలు దీర్ఘకాలంలో ఆర్థిక, మానవీయ సవాళ్లను తెచ్చిపెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసదారుల సమస్యను పరిష్కరించాలంటే కేవలం జరిమానాలు, బహిష్కరణల కంటే సమగ్రమైన, మానవీయ విధానం అవసరమని సమాజంలో ఒక వాదన బలంగా వినిపిస్తోంది.

# సెట్టింగ్స్ మారిస్తే సైబర్ క్రైమ్ కు దూరం

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 10,** (న్యూస్ పల్స్)కొంతకాలంగా ఆన్‌లైన్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరస్థులు ఎక్కువగా వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇక్కడ నకిలీ సందేశాలు, ఫిషింగ్ లింక్‌లు, కాల్‌ల ద్వారా అమాయక ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ మీరు అస్సలు ఆందోళన చెందకూడదు. వాట్సాప్‌లో కొన్ని ప్రైవసీ సెట్టింగ్‌లను ఆన్ చేయడం ద్వారా మీరు ఈ ఆన్‌లైన్ మోసాలను నివారించవచ్చు. మీరు ఇప్పుడే ఆన్ చేయవలసిన ప్రత్యేక సెట్టింగ్‌ల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.మీ ప్రొఫైల్ చిత్రాన్ని చూసి కూడా చాలా మంది స్కామర్లు మిమ్మల్ని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అంతేకాదు మీ ఫోటోను కూడా దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అందుకే మీ ప్రొఫైల్ చిత్రాన్ని ఎప్పుడు తెలియని వ్యక్తులకు కనిపించకుండా మీ ప్రొఫైల్ లో ఉన్నవారు మాత్రమే చూసేలా సెట్ చేయాలి. దీన్ని మార్చడానికి, ముందుగా మీరు సెట్టింగ్‌లు > ప్రైవసీ > ప్రొఫైల్ ఫోటోకి వెళ్లాలి. అక్కడ ఓన్లీ మై కాంటాక్ట్స్ మీద క్లిక్ చేయండి.మీరు లాస్ట్ సీన్ వివరాలు, ఎబౌట్ లను వాట్సాప్‌లో అందరికీ ఓపెన్ చేసి ఉంచితే స్కామర్లు మీ కార్యాచరణను ట్రాక్ చేయవచ్చు. అవును, ఈ రోజు ఆ వ్యక్తి ఎప్పుడు ఆన్‌లైన్‌లోకి వచ్చాడనే దాని గురించి సమాచారం పొందడానికి ఇలాంటి యాప్‌లు చాలా అందుబాటులో ఉన్నాయి. దీనితో, స్కామర్లు మీరు ఏ సమయంలో ఎక్కువగా యాక్టివ్‌గా ఉంటారు? మిమ్మల్ని ఎప్పుడు లక్ష్యంగా చేసుకోవడం ఉత్తమం వంటి ప్లాన్ లు వేసుకుంటారు. కాబట్టి, 'లాస్ట్ సీన్' 'ఎబౌట్' లను ఆఫ్ చేయండి.ఈ జాబితాలో ఇది అతి ముఖ్యమైన సెట్టింగ్, దీనిని మీరు అస్సలు లైట్ తీసుకోవద్దు. నిజానికి, మీరు ఈ సెట్టింగ్‌ని ఆన్ చేసిన తర్వాత, మీ అనుమతి లేకుండా ఎవరూ మీ వాట్సాప్‌ను ఉపయోగించలేరు. ఈ సెట్టింగ్‌ని ఆన్ చేయడం ద్వారా, ఎవరైనా మీ ఓటీపీని తీసుకోవాలి అనుకున్నా సరే వారు మీ వాట్సప్ ఖాతాను ఉపయోగించలేరు. మీ ఖాతాలోకి లాగిన్ అవ్వడానికి ఓటీపీ తర్వాత 6 అంకెల పిన్‌ను నమోదు చేయమని స్కామర్ మిమ్మల్ని అడుగుతాడు. అయితే ఈ సెట్టింగ్‌ను ఆన్ చేయడానికి, ముందుగా వాట్సాప్ సెట్టింగ్‌లకు వెళ్లండి. దీని తరువాత, సెట్టింగ్‌లలో ప్రైవసీ > డబుల్ వెరిఫికేషన్ పై క్లిక్ చేయండి. ఇక్కడ మీరు 6 అంకెల పిన్ సెట్ చేసుకోవచ్చు. అంతేకాదు ఇప్పుడు మీరు మీ ఇమెయిల్ ఐడిని ఇక్కడ యాడ్ చేయాలి. తద్వారా మీరు పిన్‌ను మరచిపోతే దాన్ని మళ్ళీ రీసెట్ చేయవచ్చు.కొంతకాలంగా, స్కామర్లు మొదట మీ ప్రయోజనాల గురించి పెద్ద పెద్ద విషయాలు చెప్పే గ్రూపులో చేర్చుతారు. కానీ మీరు వారి ఉచ్చులో పడితే, అది మీ బ్యాంక్ ఖాతాను కూడా ఖాళీ చేస్తుంది. అందువల్ల, మిమ్మల్ని ఎవరు గ్రూప్ లో యాడ్ అవమని అడిగినా సరే అవద్దు. దీన్ని మార్చడానికి, మీరు వాట్స్ ప్ సెట్టింగ్‌లు > ప్రైవసీ > గ్రూప్‌లకు వెళ్లాలి. ఇప్పుడు ఇక్కడ కాంటాక్ట్స్ లో ఉన్న వారికి మాత్రమే అనే ఆప్షన్ ను క్లిక్ చేయండి.

## అందుబాటులోకి ఆధార్ కొత్త యాప్

న్యూఢిల్లీ ఏప్రిల్ 10, (న్యూస్ పల్స్) ఇకపై ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లాల్సిన పనిలేదు. ఈ మేరకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) త్వరలో కొత్త ఆధార్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఈ యాప్ ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్ల ఆధారంగా పనిచేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్త ఆధార్ మొబైల్ యాప్‌ను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎంఆధార్ యాప్‌తో పోలిస్తే రీడిజైన్ చేసిన ఇంటర్‌ఫేస్‌ను ఇది కలిగి ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రస్తుతం కొత్త యాప్ బీటా టెస్టింగ్ దశలో ఉందని, త్వరలో దేశవ్యాప్తంగా డిజిటల్ ఆధార్ కార్డ్ అందుబాటులోకి రానున్నట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కొత్త యాప్‌లో, మొత్తం ప్రక్రియ ముఖ ప్రామాణీకరణ సహాయంతో జరుగుతుందని మంత్రి అన్నారు. మంత్రి అశ్విని వైష్ణవ్ చీ ప్లాట్‌ఫామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు, అందులో ఆయన స్వయంగా కొత్త ఆధార్ యాప్ గురించి వివరించి ఒక చిన్న వీడియోను పోస్ట్ చేశారు. ఆయన కొత్త ఆధార్ యాప్, మొబైల్ యాప్ ద్వారా ఫేస్ ఐడి ప్రామాణీకరణ గురించి చెప్పారు. దీనితో పాటు అతను తొమ్మిది భౌతిక కార్డులు మరియు తొమ్మిది ఫోటోకాపీలు వంటి పదాలను ఉపయోగించారు.వెరిఫికేషన్ సమయంలో ఆధార్ యాప్‌తో స్కాన్ చేయడం ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చు. ప్రస్తుతం యూపీఐ లాంటి చెల్లింపుల క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తున్న తరహాలోనే ఇది కూడా పని చేయనున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల అత్యంత సురక్షితంగా, సులభంగా ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందని మంత్రి వెల్లడించారు. కొత్త యాప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత నుంచి ప్రజలు తమ మొబైల్ ఫోన్ నుంచి ఆధార్‌ను షేర్ చేసుకోవచ్చని తెలిపారు. ఇది అన్ని చోట్ల, అన్ని పనులకు ఉపయోగించవచ్చని, చేతిలో ఆధార్ కార్డును పట్టుకెళ్లాల్సిన పని ఉండదని మంత్రి స్పష్టం చేశారు.

ఆధార్ కొత్త యాప్‌లో ప్రత్యేకతలుః

కొత్త ఆధార్ యాప్ ద్వారా ఫేస్ ఐడి, క్యూఆర్ స్కానింగ్ ద్వారా డిజిటల్ వెరిఫికేషన్ జరుగుతుంది.

కొత్త ఆధార్ యాప్ తో వినియోగదారుల అనుమతి లేకుండా డేటా షేర్ చేయడం జరగదు, గోప్యత పెరుగుతుంది.

ధృవీకరణ కోసం ఫోటోకాపీని అందించాల్సిన అవసరం ఉండదు.

హోటళ్ళు, విమానాశ్రయాలలో ఫోటోకాపీలను అందించాల్సిన అవసరం ఉండదు. కొత్త ఆధార్ యాప్ తో మోసానికి అవకాశం ఉండదు.

# మిర్యాలగూడ గాంధీ నగర్ లో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

**ప్రజాబలం ప్రతినిధి:**నల్గొండ మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ రాజశేఖర్ రాజ్ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు ,8 మంది ఎస్ఐలు,75 మంది పోలీస్ సిబ్బందితో సోదాలు జరిపారు. సరైన పత్రాలు లేని 56 బైకులు, నాలుగు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవంటూ డిఎస్పి హెచ్చరించారు. కార్డెన్ సెర్చ్ లు ఇంకా మిర్యాలగూడ డివిజన్ లో నిర్వహిస్తామన్నారు.

## ఎస్బీఐ ఏటీఎంలో చోరీ

## 12 లక్షల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

**ప్రజాబలం ప్రతినిధి:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజిగూడెం శివారులో గల దివిస్ కంపెనీ పక్కనే ఉన్న ఎస్బిఐ ఎటిఎం లో దొంగలు బీభత్సం సృష్టించారు... ఏటీఎంలో ఉన్న సుమారు 12 లక్షల 50 వేల రూపాయలు ఎత్తుకెళ్లారు దుండగులు.

ఏటీఎం మిషన్ ను పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లినట్టుగా గుర్తించిన పోలీసులు.. దొంగతనం చేసిన తర్వాత ఏటీఎం షట్టర్ ను ఎవరికి అనుమానం రాకుండా కిందకు వేసి అక్కడినుండి దొంగలు పరారయ్యారు.

ఘటన స్థలానికి వెంటనే యాదాద్రి జిల్లా డీసీపీ అక్షాన్ష్ యాదవ్,రాచకొండ క్రైం డీసీపీ బి అరవింద్, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డిలు వారి సిబ్బందితో కలిసి క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరిస్తున్నారు.. సిసి కెమెరా ఫుటేజ్ లు కూడా సేకరించే పనిలో ఉన్నారు.

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 65 పక్కనే ఉన్న ఈ ఏటీఎం లో దొంగలు బీభత్సం సృష్టించి డబ్బులు ఎత్తుకెళ్లడం పోలీసులకు సవాల్ గా మారిందని చెప్పవచ్చు....

# రేవంత్ అత్యుత్సాహమే సెంట్రల్ వర్శిటీ చే జారిందా..

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 10,** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని భూవివాదం ఎట్టకేలకు కోర్టు జోక్యంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రభుత్వం ఎక్కడ తడబడింది. రేవంత్ అంచనాలు ఎందుకు తలకిందులయ్యాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కంచె గచ్చిబౌలిలో సర్వేనెంబర్ 25లోని 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూమి అంటూ, అక్కడ ఐటీ కంపెనీలు ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు, ఆందోళనలతో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారు. క్యాంపస్ లోపలే ఉంటూ ప్రతీ రోజూ ఆందోళనలు కొనసాగించారు. అలా మొదట్లో రోజులతరబడి విద్యార్థులు చేసిన ఆందోళనలు ప్రభుత్వం అంతగా పట్టించుకోలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే లైట్ తీసుకుంది.రోజుల తరబడి శాంతియుత నిరసనలు తెలుపుతున్న విద్యార్థులను తీరును తప్పుబడుతూ అసెంబ్లీలోనే విమర్శలు చేశారు కాంగ్రెస్ నేతలు. యూనివర్సిటీ లోపల ఉన్నది గుంటనక్కలు అంటూ ఏకంగా సిఎం రేవంత్ రెడ్డి సైతం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు విద్యార్థుల నిరసనలు, యూనివర్సిటీ లోపల పరిస్థితులు బయటకు రాకుండా మీడియాకు అనుమతి నిరాకరించారు. మీడియా కెమెరాకు నో ఎంట్రీ అంటూ అడ్డుకున్నారు. విద్యార్థులు గేటు లోపల, బయట మీడియా ఇలా హెచ్సీయూ భూముల్లో పనులు ఆపాలంటూ రోజుల తరబడి పోరాటం కొనసాగింది. సరిగ్గా వారం రోజుల క్రితం నుంచి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ప్రభుత్వం తమను పట్టించుకోవడంలేదని భావించిన విద్యార్థులు సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని ప్రచారం ప్రారంభించారు. అది మొదలు యూనివర్సిటీ లోపల పరిస్థితులు ఒక్కొక్కటిగా వీడియో రూపంలో బయటకు లీక్ అవ్వడం మొదలైంది. లోపల చెట్లను ప్రొక్లెన్లతో రాత్రి వేళల్లో తొలిగిస్తుంటే, ఆ సమయంలో నెమళ్లు, నక్కలు, జింకలు ఇలా వణ్యప్రాణులు పెద్దగా అరవడం, ఆ అరుపులను వీడియో తీసిన విద్యార్థులు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆక్సిజన్ అందించే వందల చెట్లు నరికేస్తున్నారు. జేసీబీలతో వణ్యప్రాణుల మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చారు. సహజసిద్ధమైన పీకాక్ లేక్ తవ్వి విధ్వంస చేశారు. వేల సంవత్సరాల నాటి మష్రూమ్ రాక్‌ను మాయం చేయబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఓ పెద్ద యుద్ధమే చేశారు. విద్యార్థుల పోస్టులు, వీడియోలు అందరినీ కదలించాయి. సెలబ్రిటీలు సైతం ప్లీజ్ రేవంత్ రెడ్డి నిర్ణయం మార్చుకోండి అంటూ ఒక్కొక్కరుగా స్పందిస్తూ మీడియాకు వీడియోలు విడుల చేశారు. హెచ్సీయూలో జరుగుతున్న ప్రకృతి విధ్వంసం జనం ముందు పెట్టాలనే టార్గెట్‌తో ముందుకెళ్లిన విద్యార్థులకు ఊహించని స్పందన లభించింది. ఆ వీడియో విద్యార్థుల ఆందోళనలకు కొత్త ఊపు తెచ్చింది. జింక, నెమళ్ల అరుపులు సోషల్ మీడియాను షేక్ చేశాయి. ఓ వైపు భారీ బుల్డోజర్లతో లోపల చెట్లు నరుకుతుంటే, వాటిని వీడియోలు తీసి ప్రతీ రోజూ షోషల్ మీడియా ద్వారా జనంలోకి తీసుకెళ్లారు. పచ్చని ప్రకృతిని నాశనం చేస్తున్నారంటూ డిజిటల్ మీడియా ఉద్యమానికి తెరలేపారు హెచ్ సీయూ విద్యార్థులు.ఎప్పుడైతే సోషల్ మీడియాలో వరుస పోస్టులతో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రచారం చేస్తున్నారో, ఆ ప్రభావం పీక్స్‌కు చేరుకుంది. య్యూట్యూబ్ ఛానెల్స్ నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హెచ్సీయూ భూముల వివాదం, విద్యార్థులు నిరసనలపై ఫోకస్ చేయక తప్పలేదు. అలా అగ్గిరాజుకున్న టైంలో అసలు కథ మొదలైంది. ఇటు హైకోర్టు, అటు సుప్రీం కోర్టుల్లో పిటీషన్ వేయడంతో విచారణ జరిగింది. కోర్టులు సైతం లోపల వణ్యప్రాణుల మనుగడకు ఇబ్బందిని కలిగించే హక్కుమీకు లేదంటూ సీరియస్ అవ్వడం, మొత్తంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంచ గౌచ్చిబౌలిలోని 400 ఎకరాల వివాదంలో వెనక్కు తగ్గక తప్పలేదు. వణ్యప్రాణుల రక్షణ, ప్రకృతి విధ్వంసం ఇలా ఈ ఒక్క పాయింట్‌తో ఏకంగా ప్రభుత్వ నిర్ణయాన్ని సైతం సందిగ్ధంలో నెట్టేలా చేసింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చర్చలతో పరిష్కారం కోసం ప్రయత్నించే పరిస్థితికి తీసుకొచ్చింది.

# పార్టీలో పొజిషన్ కోసం కవిత తాపత్రయం



హైదరాబాద్, ఏప్రిల్ 10, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి పెద్ద కష్టమే వచ్చి పడింది. ఆయన ముద్దుల కూతురు కవిత తనకు పార్టీలో ఏదో ఒక పెద్ద పొజిషన్ ఇవ్వాల్సిందేనని పట్టు పట్టుకుని కూర్చుందట. లిక్కర్ కేసులో జైలు కెళ్ళి వచ్చాక?. కవితకు తనను తాను ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి ఒక పెద్ద కార్యక్రమం ఏది దొరకడం లేదు. అంతేకాకుండా పార్టీలో కూడా కవిత కంటూ ఒక పొజిషన్ లేకపోవడంతో ఏ హోదాతో మాట్లాడాలో అర్థం కాక తనకు ఏదో ఒక పెద్ద పోస్ట్ ఇవ్వాలంటూ కెసిఆర్ ని డిమాండ్ చేస్తుందట కవిత.

తెలంగాణ జాగృతి తరపున కవిత ఇప్పటికే ముమ్మరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటు జ్యోతిరావు పూలే ఫ్రంట్ పేరుతో వివిధ కార్యక్రమాలు చేస్తూ బీసీలకు కూడా దగ్గరయ్యే ప్రయత్నంలో ఉన్నారామె. జైలు నుంచి వచ్చాక? కొన్నాళ్ళు కామ్‌గానే ఉన్నా? ఇటీవలి కాలంలో పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలతో పాటు సొంతగా కూడా కొన్ని ప్రోగ్రామ్స్ నిర్వహిస్తోంది కవిత.అయితే? ఇలా బీసీ రిజర్వేషన్స్ మీద రౌండ్ టేబుల్ డిస్కషన్స్, జాగృతి పేరుతో ఇతర కార్యక్రమాలు ఎన్ని నిర్వహించినా?.పెద్దగా ఉపయోగం ఉండదని, బీఆర్ఎస్ కీలక పదవిలో ఉండి ప్రోగ్రామ్స్ నిర్వహిస్తే? ఆ కిక్కే వేరని అంటున్నారట కవిత సన్నిహితులు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నా?. ఆ పదవితో రాష్ట్రం మొత్తం తిరగడం కాస్త ఇబ్బందిగా ఉంటోందట. అందుకే? పార్టీలో స్టేట్ లెవల్ పోస్ట్, అది కూడా కీలకమైనది తీసుకోవాలన్నది కవిత ప్లాన్.అందుకు తగ్గట్టే ఆమె కూడా సదరు కీలక పదవి గురించి? తండ్రి కేసీఆర్ దగ్గర ప్రస్తావించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి పార్టీ వర్గాల్లో. ఆ మధ్య పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ కూడా కవిత ప్రస్తావన తీసుకువచ్చారు. తెలంగాణ జాగృతి తరపున ఆమె కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నారు? పార్టీ కూడా సహకరించాలని చెప్పారు.ఆ తర్వాతే జాగృతి ప్రోగ్రామ్స్ ఇంకా ఊపందుకున్నాయి. ఇక ఇదే ఊపులో?.జాగృతి కన్నా? డైరెక్ట్‌గా పార్టీ రాష్ట్రస్థాయి పదవి తీసుకుని ప్రజల్లోకి వెళితే ఇంకా లాభం ఉంటుందన్న ఆలోచనలో ఉంది కెసిఆర్ కుమార్తె. కవిత ఏం చేసినా? అంతిమ లక్ష్యం బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడమేకాబట్టి? పెద్ద పదవితో పోరాడితే?. ఇంకా ఎఫెక్టివ్‌గా ఉంటుందని భావిస్తోంది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్. కవితకు కూడా ఆ స్థాయిలోనే ఓ పదవిని క్రియేట్ చేసి ఇస్తే బాగుంటుందన్న చర్చ జరుగుతోందట కొన్ని సర్కిల్స్‌లో. ఖాళీగా ఉన్న సెక్రటరీ జనరల్ కానీ, లేదంటే? వైస్ ప్రెసిడెంట్ పదవిని కొత్తగా క్రియేట్ చేసిగానీ.. ఆ పదవిలో ఉండాలన్నది కవిత మనసులో మాట.దీనికి సంబంధించి ఇప్పటికే కేసీఆర్‌కు క్లారిటీ ఇచ్చినట్టు సమాచారం. ప్రస్తుతానికి బీఆర్ఎస్ కంటే ఎక్కువగా జాగృతి కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఇదే ఊపుతో పార్టీ పదవి తీసుకుని జనాల్లోకి వెళితే ఇంకా కలిసి వస్తుందని కేసీఆర్‌ని కన్విన్స్ చేయడానికి కవిత ప్రయత్నిస్తోంది. అయితే ఇక్కడే ఇంకో సమస్య వచ్చింది. ఇప్పటికే బీఆర్ఎస్ మీద కుటుంబ పార్టీ ముద్ర ఉంది. తండ్రీ కొడుకులు ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారని విమర్శిస్తున్నాయి విపక్షాలు.నిజానికి కవితపై తెలంగాణ సమాజంలో మొదటి నుంచి చాలా వ్యతిరేకత ఉంది. ప్రత్యక్ష ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా ఓడిపోయిన తర్వాత కవిత ఒత్తిడితో మళ్లీ ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చాడు కేసీఆర్. అప్పుడే ఆమెపై చాలా వ్యతిరేకత వచ్చింది. కానీ కూతురు మీద ప్రేమతో కెసిఆర్ అవేమీ లెక్క చేయలేదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత బాగోతం కెసిఆర్, బి ఆర్ ఎస్ ప్రతిష్టను పూర్తిగా దిగజార్చింది. కవిత అరెస్టు వల్లే బి ఆర్ఎస్ మొన్నటి లోక్సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేక దారుణంగా ఓడిపోయింది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నుంచి జైలు నుంచి బయటకు వచ్చాక కవితని ఎక్కువగా జనంలోకి రావద్దని కెసిఆర్ ఆదేశించా డు. కానీ అవేమీ వినకుండా రెండు నెలలకి ప్రజాక్షేత్రంలోకి వచ్చేసారు కవిత. ఇప్పుడు ఏకంగా బీసీ నినాదం ఎత్తుకొని రోజుకో కార్యక్రమం చేస్తున్నారు. అసలు కవిత ఏం చేస్తున్నారో పార్టీ హై కమాండ్ కి కూడా తెలియడం లేదు. ఇలా పార్టీకి సమాచారం లేకుండా కార్యక్రమాలు చేయడం కరెక్ట్ కాదని ఆమెకు నచ్చ చెప్పాలని కెసిఆర్ చేసిన ప్రయత్నం ఫలించలేదు.ఏదో ఒక పెద్ద పోస్ట్ ఇస్తే?. అప్పుడు అందరికీ చెప్పి చేస్తానంటూ కవిత ఇచ్చిన సమాధానం ఇప్పుడు కేసీఆర్ కుటుంబంలో అందరినీ ఆలోచనలో పడేసింది. ఇప్పుడు కవితకు పెద్ద పోస్ట్ ఇస్తే?. ఇప్పటికే టిఆర్ఎస్ లో మూడు పవర్ సెంటర్లు ఉన్నాయి. ఇప్పుడు నాలుగో పవర్ సెంటర్ కూడా తయారైపోతుంది. జనంలో రాంగ్ మెసేజ్ వెళుతుంది అని కెసిఆర్ ఆలోచిస్తున్నారట. కవిత మాత్రం ఐ డోంట్ కేర్. నాకు ఏదో ఒక పోస్ట్ ఇస్తారా ఇవ్వరా అని డిమాండ్ చేస్తుంది అట. పార్టీ పుట్టిన నాటి నుంచి?. పార్టీ జీవితం గా బతికే హరీష్ రావుకి ఇప్పటివరకు వరకు పార్టీలో ఒక పెద్ద పోస్ట్ అంటూ ఏమీ ఇవ్వలేదు. ఇప్పుడు కవితలు తీసుకొచ్చి?. సెక్రటరీ జనరల్ వైస్ ప్రెసిడెంట్ ఇలాంటి ఉద్యోగాలు క్రియేట్ చేసి ఇస్తే? ఇప్పటికే అసంతృప్తితో ఆవేదంతో రగిలిపోతున్న హరీష్ రావు ని ఇంకా రెచ్చగొట్టినట్టు అవుతుంది అని కెసిఆర్ ఆలోచిస్తున్నారట. కవిత మాత్రం డాడీ నాకు ఏదో ఒక జాబ్ చూడు కష్టంగా ఉంది అని రోజు విన్నపాలు చేస్తున్నట్లు సమాచారం.

# రెల్లి కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

విజయనగరం జిల్లా గజపతినగరం లో ఏపీలోని రెల్లి ఉపకులాలకు ఎస్.సిలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు సోము మురళీమోహన్ డిమాండ్ చేశారు. రెల్లి కులస్తుల కు న్యాయం చేయాలని కోరుతూ నిరసన దీక్ష చేపట్టడంతోపాటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ నిరసనలో రెల్లి ఉపకులాల గజపతినగరం నియోజకవర్గ అద్యక్షులు గంద్రేటి రామారావు పాల్గొన్నారు. నియోజకవర్గ లోని అన్ని మండలాల నుంచి రెల్లి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్ గా హైస్పీడ్ ట్రైన్స్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 10,** ముంబై-హైదరాబాద్ మధ్య హై-స్పీడ్ రైలు నడపాలనే ప్రతిపాదన మరో బ్రైట్ ఫ్యూచర్‌కు నాంది పలకనుంది. ముంబై-హైదరాబాద్ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుతో దేశ రవాణా వ్యవస్థలోనే విప్లవాత్మక మార్పు అవుతుంది. ఇటు ఐటీ రాజధాని మరోవైపు ఆర్థిక రాజధాని కలిస్తే ఆర్థికాభివృద్ధి మరో ఎత్తుకు ఎదుగుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఇందులో ఇప్పుడు మరో ప్రధాన నగరం కలపాలని భావిస్తున్నారు. దీన్ని ఇప్పటి వరకు ముంబై, హైదరాబాద్ మధ్య నడపాలని భావించారు. కానీ దీన్ని బెంగళూరుకు కూడా అనుసంధానించాలని చూస్తున్నారు. దీనికి మైసూరు-చెన్నై మధ్య ప్లాన్ చేసిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా కలపనున్నారు. ఇదే జరిగితే హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు మధ్య ప్రయాణ సమయం చాలా తగ్గిపోనుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ నిర్మాణం జరుగుతోంది. అది ఒకసారి పూర్తి అయితే మిగతా ప్రాంతాలపై ఫోకస్ పెట్టనున్నారు. ఇంతలో మిగతా ప్రాంతాల మధ్య హైస్పీడ్ రైలు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తున్నారు. అలా నిర్మించ తలపెట్టిన మార్గాల్లో హైదరాబాద్-ముంబై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై ఉన్నాయి. కేవలం ఇవే కాకుండా వీటి మధ్య కూడా అనుసంధానిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన కూడా కేంద్రం చేస్తోంది. హైదరాబాద్ ప్రస్తుతం ప్రయాణ సమయం 15 గంటలకుపైగానే ఉంది. ముంబై-హైదరాబాద్ మధ్య హై-స్పీడ్ రైలు నడిపినట్టు అయితే ఆ టైం చాలా వరకు తగ్గించ వచ్చు. ఎంతా అంటే... మూడున్నర గంటల్లోనే రాకపోకలు సాగించవచ్చు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లాలంటే వందే భారత్ లాంటి ట్రైన్‌లో 8 గంటలు పడుతుంది. హైస్పీడ్ ట్రైన్ అందుబాటులోకి వస్తే 2 గంటల్లోనే చేరుకోవచ్చు. హైదరాబాద్ టు చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు. ఈ నగరాల రాకపోకలకు 15 గంటల సమయం పడుతుంది. హైస్పీడ్ రైలులో అయితే రెండున్నర గంటల్లోనే వెళ్లి రావచ్చు. ప్రస్తుతం పరిశీలన దశలో ఉన్న ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే మాత్రం పది నుంచి పదిహేనేళు పట్టవచ్చని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అనుసంధానం జరిగితే దేశ మౌలిక వసతుల కల్పనలో గేమ్ ఛేంజర్ అవుతుందని అంటున్నారు. నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలో ప్రణాళిక దశలో ఉందీ హైదరాబాద్, ముంబై మధ్య హైస్పీడ్ రైలు ప్రాజెక్టు. ప్రస్తుతానికి ఉన్న అంచనాల ప్రకారం 767 కిలోమీటర్ల ముంబై-హైదరాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చ నడుస్తోంది. ముంబైని హైదరాబాద్‌తో 11 వ్యూహాత్మ స్టేషన్ల ద్వారా కలపనుంది. తొలి స్టేషన్ నవీ ముంబైలో ప్రారంభమై కొత్త నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, మెట్రో, ట్రాన్స్ హార్బర్ మీదుగా లోనావాలా, పూణే, దౌండ్, అక్లుజ్, పంధర్‌పూర్, సోలాపూర్, కలబురగి, జహీరాబాద్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు. జపాన్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ముంబై-అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. అది పూర్తి అయితే ఆ రెండు నగరాల మధ్య గంటకు 320 కి.మీ వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఇప్పుడు అనుకున్నట్టు నాలుగు నగరాల మధ్య హైస్పీడ్ ట్రైన్ కారిడార్‌తో అనుసంధానం జరిగితే వాణిజ్యం, పెట్టుబడి, వ్యాపార సహకారాన్ని మరింత బలోపేతం అవుతుంది. ప్రయాణ సమయం తగ్గడంతో వస్తువులు, సేవలు, మనుషులరాకపోకలు సజావుగా సాగుతాయి. ఈ నాలుగు రాష్ట్రాల మధ్య ఆర్థిక సమైక్యత పెరుగుతుంది. కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సదుపాయాన్ని వేగవంతం, సౌకర్యవంతం చేస్తుంది. ఇది టూరిజాన్ని కూడా అభివృద్ధి చేస్తుంది. ప్రపంచ స్థాయిలో ఇండియన్ రైల్వే నెట్‌వర్క్ శక్తి మరోసారి నిరూపితం అవతుంది. దేశ సామర్థ్యం రుజువుచేస్తుంది. రైలు మార్గం నిర్మాణంతో ఇంజనీర్లు నుంచి రోజువారి కూలీల వరకు లక్షల ఉద్యోగాలు లభిస్తాయి. ఉపాధి పెరుగుతుంది. కనెక్టివిటీని పెంచడం ద్వారా ఆర్థికవృద్ధి దూసుకెళ్లనుంది. స్టేషన్ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ప్రగతికి బాటలు పడతాయి. కొత్త వ్యాపారాలు, పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు అభివృద్ధి చెందుతాయి. సాధారణ రైళు, మిగతా రవాణా వ్యవస్థలపై భారం తగ్గనుంది. లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచవచ్చు.ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై ప్రభావం పడుతుందనే ఆందోళన ఉండనే ఉంది. ఈ కారిడార్‌కు చాలా భూములు కావాల్సి ఉంటుంది. అందుకు ప్రజలను ఒప్పించాలి. చెట్లు కొండలు, గుట్టలు తొలగించాల్సి ఉంటుంది. ఇది నిర్మాణం పూర్తి అయిన తర్వాత చాలా వరకు కర్బన ఉద్గారాలు తగ్గే అవకాశం ఉంది. ఈ ట్రైన్ అందుబాటులోకి వస్తే కార్లు, విమానాలు రైళ్ల వాడకం తగ్గిపోతుంది. దీంతో కాలుష్య ప్రభావం ఉండదనే వాదన బలంగా వినిపిస్తుంది. ఇలా గంటల్లో జర్నీ చేసినట్టు అయితే ఆయా నగరాలపై జనాభా ఒత్తిడి తగ్గుతుంది. ప్రయాణం ఎక్కువగా ఉండటంతో పని చేసిన చోటే కార్మికులు, ఉద్యోగాలు, ఇతర ప్రజలు ఉండటానికి మొగ్గ చూపుతున్నారు. వారికి ఇష్టం లేకున్నా సరే అక్కడే ఉండాల్సి వస్తోంది. ఇప్పుడు గంటల్లోనే ప్రధాన నగరాల మధ్య ప్రయాణం చేసే వీలు కలిగితే వాళ్లకు నచ్చిన చోట ఉంటారు. దీంతో మెగాసిటీల్లో జనసాంద్రత తగ్గుతుంది. చిన్న పట్టణాల్లో ఉండేందుకు ఆసక్తి చూపిస్తారు. హై-స్పీడ్ రైలు ప్రాజెక్టులు చాలా ఖర్చుతో కూడుతున్న వి. ఇప్పుడు నిర్మితమవుతున్న ముంబై-అహ్మదాబాద్ కారిడార్ 1.1 లక్షల కోట్ల అంచనాలతో సిద్ధం చేస్తున్నారు. ఇందులో ఎక్కువ నిధులను జపాన్ సమకూరుస్తుంది. ఇప్పుడ ప్రతిపాదిత కారిడార్‌లకు కూడా అంతకు మించి ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే ఇక్కడ ప్రభుత్వ నిధులు, ప్రైవేట్ పెట్టుబడి, బహుశా అంతర్జాతీయ రుణాలతో బ్యాలెన్స్ చేయాలి. ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త పడాలి.

# పాత పద్ధతిలోనే ఇంటర్ అడ్మిషన్స్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 10,** తెలంగాణలో ఈసారి కూడా పాతవిధానంలోనే ఇంటర్ ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని విద్యాశాఖ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఆన్‌లైన్ విధానం అమలు చేయాలంటే ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. అదేవిధంగా ఒక్కో కళాశాలకు ఫీజు నిర్ణయించాల్సి ఉంటుంది. ఆ దిశగా ఇప్పటివరకు ఎలాంటి కసరత్తు జరగలేదు. దీంతో అది కష్టమని ఇంటర్‌బోర్డు నిర్ణయానికి వచ్చింది.ఒకవేళ ప్రభుత్వం ఫీజులు నిర్ణయించినా తాము జేఈఈ, ఎప్‌సెట్, నీట్ తదితర పోటీపరీక్షలకు కూడా శిక్షణ ఇస్తామని, హాస్టళ్లు ఉన్నాయని, ఫీజులను ఎలా నిర్ణయించారంటూ కళాశాలలు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉంది.

దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఇంటర్‌బోర్డు.. వచ్చే విద్యా సంవత్సరానికి పాత విధానమే కొనసాగించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ధ్రువీకరించారు.తెలంగాణలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలను దోస్త్ (ఆూూ) విధానం ద్వారా నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే ఇంటర్ ప్రవేశాలకు కూడా ఇదే తరహాలో 'జోస్ట్ (ఏూూ)' ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కసరత్తు చేస్తోంది. పదోతరగతిలో ఈ సారి గ్రేడింగ్ విధానం ఉండదు. గతంలో మాదిరిగానే మార్కులతో ఫలితాలను ప్రకటించనున్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసమే మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. జోస్ట్ విధానంలో 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు జూనియర్ కళాశాలలను ఆన్‌లైన్‌లో ఆప్షన్లు పెట్టుకోవచ్చు. అలాగే మెరిట్ ఆధారంగానే సీట్లను కాలేజీలను కేటాయిస్తారు. తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు ఇంటర్ బోర్డు ఏప్రిల్ 3న నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని కాలేజీలు షెడ్యూల్ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఏప్రిల్ 4న ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీలు ఇంటర్‌బోర్డు అనుబంధ గుర్తింపు పొందాకే నడపాల్సి ఉంటుంది. కొత్త కాలేజీల ఏర్పాటుకు అనుమతితోపాటు, ఇప్పటికే నడుస్తున్న కాలేజీలకు గుర్తింపును ఇవ్వడంతోపాటు, వీటిల్లో అదనపు సెక్షన్లకు ఏటా అనుబంధ గుర్తింపును పునరుద్ధరిస్తుంటారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యే నాటికి అనుబంధ గుర్తింపు జారీ ప్రక్రియ ముగియాల్సి ఉంటుంది.

సంబంధిత కళాశాలల యాజమాన్యాలు ఏప్రిల్ 5 నుంచి మే 4 వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆలస్య రుసుంతో జూన్ 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టంచేశారు. అయితే గృహ, వాణిజ్య సముదాయాల పరిధిలో నడుస్తున్న 217 ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై నిర్ణయాన్ని ప్రకటించలేదు. కళాశాల భవన రిజిస్ట్రేషన్ డీడ్ లేదా లీజు డీడ్, అప్రూవ్డ్ బిల్డింగ్ ప్లాన్, ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీ, కార్పస్ ఫండ్, స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, బోధనా సిబ్బంది డాక్యుమెంట్లు, ఆటస్థలం డాక్యుమెంట్లను దరఖాస్తుతోపాటు సమర్పించాల్సి ఉంటుంది.

దరఖాస్తు సమయంలో అవసరమయ్యే సర్టిఫికేట్లు..

? వ్యాలీడ్ బిల్డింగ్ ఓనర్‌షిప్/రిజిస్టర్డ్ లీజ్ డీడ్ ఆఫ్ కాలేజ్ బిల్డింగ్

? బిల్డింగ్ ప్లానింగ్ అప్రూవల్ సర్టిఫికేట్

? ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్/ ఫైర్ ఔూఅ

? వ్యాలీడ్ ఎఫ్‌డీఆర్ (కార్పస్ ఫండ్)

? స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికేట్

? శానిటరీ సర్టిఫికేట్

? టీచింగ్ స్టాఫ్ డాక్యుమెంట్లు

? ప్లే గ్రౌండ్ సంబంధిత డాక్యుమెంట్లు

ముఖ్యమైన తేదీలు..? ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తుకు అవకాశం: 04.05.2025.

? రూ.1,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 11.05.2025.

? రూ.5,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 18.05.2025.

? రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 25.05.2025.

? రూ.15,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 01.06.2025.

? రూ.20,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 08.06.2025

# కంటోన్మెంట్ లో కాంగ్రెస్ పాదయాత్ర

**ప్రజాబలం ప్రతినిధి:** సికింద్రాబాద్ బీజెపి దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టి జై బాపు- జై భీం- జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర ను ఎమ్మెల్యే శ్రీగణేష్ నాయకత్వంలో ఈ రోజు కంటోన్మెంట్ 4 వ వార్డులోని గాంధీ కాలనీ గాంధీ విగ్రహం నుంచి పికెట్ లోని అంబేద్కర్ విగ్రహం వరకూ నిర్వహించారు.

బిజెపి చేస్తున్న మత రాజకీయాలు దేశాన్ని ముక్కలు చేస్తుందని, నినాదాలతో ప్రజలను మభ్యపెడుతూ జనాలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. ఆ పార్టీ స్వార్ధ రాజకీయాల కోసం అత్యంత పవిత్రమైన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ రచయితను అవమానపరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ దళిత మరియు రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య పరచడమే ఈ పాదయాత్ర ఉద్దేశ్యం అని అన్నారు.

అధికారం ఒకే చోట కేంద్రీకృతం అవ్వకుండా అధికార వికేంద్రీకరణలో భాగంగా స్థానిక సంస్థలను ఏర్పాటు చేసింది రాజ్యాంగం. కానీ ఆ రాజ్యాంగ స్పూర్తికి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ కంటోన్మెంటులో బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా ఐదేళ్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ మెంబర్ తో పరిపాలన సాగిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతోందని ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు.

ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే శ్రీగణేష్, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కంటోన్మెంట్ కోఆర్డినేటర్ వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కరీంనగర్ లో కార్పొరేషన్ వర్సెస్ ఇరిగేషన్

**కరీంనగర్‌ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 9,** కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం....పట్టణ ప్రారంభ ప్రాంతం....8వ డివిజన్ అల్గునూరు పరిధిలోని శివారు ప్రాంతం.... కరీంనగర్- హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం... మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు కూత వేటు దూరం... ఇన్ని అడ్రస్సులు చెప్పిన ఆ కాలనీలను కనుక్కోలేని పరిస్థితి... ఎందుకంటే... ఆ కాలనీలకు 40ఏళ్లుగా గుర్తింపు లేదు... కనీసం ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గుర్తిస్తూ ఓ బోర్డు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితి... ప్రస్తుతం ఈ ప్రాంతాలన్నీ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నాయి. అది కూడా కరీంనగర్ కు స్వాగతం చెప్పే మొట్టమొదటి కాలనీల సమస్యలపై ప్రత్యేక కథనం...ఒకప్పుడు ఎల్ ఎం డి కాలనీకి అనుబంధంగా ఇక్కడ శ్రీ వెంకటేశ్వర కాలనీ , హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఏర్పడ్డాయి.. ఇక్కడి ప్రాంతంలో ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు, వ్యవసాయదారులు, మత్స్యకారులు ఉన్నారు. ఈ ప్రాంతానికి సమీపంలోనే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్, మానసిక వికలాంగుల పాఠశాల, బీసీ రెసిడెన్షియల్ హాస్టల్, మహిళా ప్రాంగణం లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవాలయం లాంటివి ఉన్నా యి.ఇక్కడి ప్రాంత రహదారులన్నీ ఇరిగేషన్ భూములతో కనెక్ట్ అయ్యి ఉన్నాయి. రహదారుల అభివృద్ధి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చూసుకుంటుందని ఎవరికి వారే అనుకొని దాదాపు 40 ఏళ్లుగా ఇక్కడి ప్రాంత రహదారుల అభివృద్ధిని మరిచిపోయారు. ఇంతటి ముఖ్యమైన ప్రాంతంలో నివసిస్తున్న కాలనీ ప్రజలు రోడ్ల విషయంలో, ఇతరసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.. కాలనీలో సరైన రోడ్లు , మురికి కాలువలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు అలుగునూరు గ్రామపంచాయతీలో అదే కష్టాలు.. నేడు నగరపాలక సంస్థలో ఉన్న అవే కష్టాలు... అసలు ఈ కాలనీలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి, అనునిత్యం బిజీగా ఉండే ఈ ప్రాం తం నేడు అనేక సమస్యలతో కుట్టుమిట్టాడుతుంది. ప్రస్తుతం కాలనీ ప్రధాన రహదారి కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి, రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిపోయింది. వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది. దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడు తున్నారు.

ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని ఐదేండ్లుగా ప్రజా ప్రతినిధులకు, అధికా రులకు అక్కడి కాలనీవాసులు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి చర్యలు తీసుకోకపోవడంతో, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర సోమవారం రోజున జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు .ప్రస్తుతం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉండడంతో భవి ష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెం ట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని , ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని చిందం నరసయ్య, కళ్యాణ్ చంద్ర ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

# తెలంగాణలో 604 కొత్త బ్రాండ్లు...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 9,** దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు, సేవించే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరుగా మారింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ సర్కార్ కూడా ప్రజలతో ఎక్కువ మద్యం తాగించాలని చూస్తోంది. ఈమేరకు కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే కొత్త బ్రాండ్లు అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ మద్యం మార్కెట్‌లో కొత్త బ్రాండ్ల ఆగమనానికి మార్గం సుగమమవుతోంది. అబ్కారీ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, వీటిలో ఇండియన్, విదేశీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బేవరేజ్ కార్పోరేషన్ లిమిటెడ్ కొత్త బ్రాండ్ల అమ్మకాలకు దరఖాస్తులను ఆహ్వానించింది. అదే సమయంలో, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా రాజుకుంది, రెండు వర్గాలూ ఆదాయం, నిబంధనలపై ఆరోపణలు-ప్రత్యారోపణలతో వాతావరణాన్ని వేడెక్కించాయి. ఈ కథనం ఈ అంశాలను వివరంగా చర్చిస్తుంది.తెలంగాణ అబ్కారీ శాఖ ప్రకారం, మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు సమర్పించబడ్డాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, 273 విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఈ దరఖాస్తుల్లో 47 కొత్త కంపెనీల నుంచి 386 బ్రాండ్లు, 45 పాత కంపెనీల నుంచి 218 బ్రాండ్లు ఉన్నాయి. ఈ బ్రాండ్ల అమ్మకాల కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ దరఖాస్తులను ఆహ్వానించింది, దీనివల్ల మద్యం మార్కెట్‌లో వైవిధ్యం, పోటీ పెరిగే అవకాశం ఉంది. ఈ కొత్త బ్రాండ్లు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అందించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని కూడా పెంచవచ్చని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణలో మద్యం వినియోగం గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా సుమారు రూ.30,000 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ అంచనా. కొత్త బ్రాండ్ల ఆగమనంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే, కొత్త బ్రాండ్ల పరిచయం వల్ల స్థానిక బ్రాండ్లపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. విదేశీ బ్రాండ్ల రాకతో ప్రీమియం మద్యం వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది, ఇది రాష్ట్రంలోని హై-ఎండ్ బార్లు, రెస్టారెంట్లకు లాభదాయకంగా మారవచ్చు.బ్రాండ్ల దరఖాస్తులతో పాటు, వైన్ షాపులు మరియు బార్ల మధ్య వివాదం కూడా తెరపైకి వచ్చింది.

తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోసియేషన్, బార్స్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించింది. రాష్ట్రంలో మద్యం ఆదాయంలో 85% వైన్ షాపుల ద్వారా, కేవలం 15% బార్ల ద్వారా సమకూరుతుందని వైన్స్ డీలర్స్ ఆరోపించారు. అయినప్పటికీ, బార్లకు రాత్రి 12 గంటల వరకు వ్యాపార అనుమతి ఉండగా, వైన్ షాపులు రాత్రి 10 గంటలకే మూసివేయాలని నిబంధన ఉందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిబంధనలు వైన్ షాపులపై ఆంక్షలుగా పనిచేస్తున్నాయని, బార్లకు మాత్రం అనవసరమైన వెసులుబాటు కల్పిస్తున్నాయని వారు ఆరోపించారు.బార్స్ అసోసియేషన్, మరోవైపు, వైన్ షాపులు తమ వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని, రాత్రి వేళల్లో మద్యం అమ్మకాలను నియంత్రించాలని వాదిస్తోంది. ఈ వివాదం రాష్ట్రంలో అబ్కారీ నిబంధనలపై కొత్త చర్చకు దారితీసింది, ప్రభుత్వం ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను ఎలా సాధిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.కొత్త బ్రాండ్ల దరఖాస్తులతో అబ్కారీ శాఖ ముందు కొన్ని సవాళ్లు ఉన్నాయి. మొదట, ఈ బ్రాండ్ల నాణ్యత, ధరల నియంత్రణను పర్యవేక్షించడం. రెండవది, నకిలీ మద్యం, అక్రమ అమ్మకాలను నియంత్రించడం. గతంలో తెలంగాణలో నకిలీ మద్యం సరఫరా కేసులు నమోదైన నేపథ్యంలో, కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. అందుకే, అబ్కారీ శాఖ కఠినమైన తనిఖీలు, నిబంధనల అమలుపై దృష్టి సారించాల్సి ఉంది. అదే సమయంలో, వైన్ షాపులు, బార్ల మధ్య వివాదాన్ని పరిష్కరించి, నిబంధనలను సమానంగా అమలు చేయడం కూడా అధికారులకు సవాలుగా మారిందితెలంగాణ ఆర్థిక వ్యవస్థలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తోంది. అబ్కారీ శాఖ ద్వారా సేకరించిన రాబడి రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతోంది. అయితే, మద్యం వినియోగం పెరగడం వల్ల సామాజిక సమస్యలు?మద్యపాన అలవాటు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు?కూడా పెరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయి. కొత్త బ్రాండ్ల పరిచయంతో ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయా అనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడంతో పాటు, మద్యం వినియోగం వల్ల కలిగే సామాజిక సమస్యలను తగ్గించేందుకు సమగ్ర విధానం రూపొందించాల్సి ఉంది.

# వాహనాలకు హై సెక్యూరిటీ ప్లేట్ లేకపోతే..అంతే

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 9,** తెలంగాణలో వాహనదారులకు బిగ్ అలర్ట్. రాష్ట్రంలో ఏప్రిల్ 1 2019కి ముందు రిజిస్టర్ అయిన అన్ని వాహనాలకు కచ్చితంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్స్ అమర్చుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఇందుకు సెప్టెంబర్ 30 2025 డెడ్ లైన్ గా విధించింది. వాహన యజమానులు లిలిలి.బతిజీఎ.తిని లో అప్లయ్ చేసుకోవాలని సూచించింది.పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్.ఎస్.ఆర్.పి) తప్పనిసరి చేస్తూ రవాణా శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ధరలను కూడా ఖరారు చేసింది రవాణా శాఖ.

వాహన రకాన్ని బట్టి కనిష్టంగా రూ.320 నుంచి గరిష్టంగా రూ.800గా ఛార్జీలను నిర్ణయించింది రవాణా శాఖ.

ఒక్కో రకం వాహనానికి ఒక్కో రుసుం..

టూ వీలర్స్ రూ.320 ? రూ.380

టూ వీలర్స్ (ఇంపోర్టెడ్) రూ.400 ? రూ.500

ఫోర్ వీలర్స్ రూ. 590 ? రూ.700,

ఫోర్ వీలర్స్ (ఇంపోర్టెడ్) రూ.700 ? రూ.860

త్రీ వీలర్స్ ? రూ.350 ? రూ.450,

కమర్షియల్ వాహనాలకు ? రూ. 600 ? రూ.800.

హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ పొందేందుకు ప్రాసెస్ ఇదే.. స్టెప్ బై స్టెప్

× ూఎంఓ వెబ్‌సైట్ (లిలిలి.బతిజీఎ.తిని) ని సందర్శించండి

× "ఊబాఖీఖ బుక్ చేయండి" పై క్లిక్ చేయండి

× వాహన యజమాని వివరాలు నమోదు చేయాలి

× వాహన తయారీదారుని ఎంచుకోవాలి

× ఆర్డర్ ప్రాసెసింగ్ కోసం సంబంధిత అధీకృత హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ విక్రేత దరఖాస్తుకు మళ్ళించబడతారు.

× అధీకృతహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ విక్రేత దరఖాస్తులో వాహన యజమాని వాహన వివరాలను అందించాల్సి ఉంటుంది

× వాహన రిజిస్ట్రేషన్ నంబర్, ఛాసిస్ నంబర్ ఎంటర్ చేయాలి

× ఈ వివరాలు రవాణా శాఖ ద్వారా ధృవీకరించబడతాయి

× రవాణా శాఖ విజయవంతంగా ధ్రువీకరించిన తర్వాత వాహన వివరాలు నిర్ధారించబడతాయి.

హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్? అధీకృత విక్రేత ద్వారా ప్రాసెస్ చేయబడుతుంది

× సంబంధిత డీలర్ హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత, హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ప్రత్యేక లేజర్ నంబర్ రవాణా శాఖకు అప్ డేట్ చేయబడుతుంది.

వాహన యజమానులకు మార్గదర్శకాలు:

హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు వాహన యజమాని తన వాహనాన్ని రవాణా శాఖ ఏవైనా కోర్టు ఆదేశాలు, డీ-రిజిస్ట్రేషన్ లేదా రవాణా శాఖ సముచితమని భావించే ఏవైనా ఇతర కారణాల వల్ల లేదా ఏదైనా వర్తించే నిబంధన ద్వారా పరిమితం చేయకుండా చూసుకోవాలి.

× వాహన యజమానిహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఫిట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. అధీకృత ఆన్‌లైన్ పోర్టల్ అంటే "లిలిలి.నాతిజీఎ.తిని" ద్వారా ఆ ప్రయోజనం కోసం చెల్లింపు చేయాలి.

× వాహనాన్ని హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ హోలోగ్రామ్ ఆధారిత స్టిక్కర్‌తో అమర్చడం వాహన యజమాని బాధ్యత.:

వాహన డీలర్లు ప్రాంగణాన్ని సందర్శించే కస్టమర్‌కు అత్యంత శ్రద్ధ చూపాలి. ఎటువంటి ఆలస్యం లేకుండా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఇన్‌స్టాల్ చేయాలి.

× ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, వాహన డీలర్లలు వాహనంపై అమర్చిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ పోర్టల్‌కు అప్‌లోడ్ చేయాలని నిర్ధారించుకోవాలి. పోర్టల్‌కు ద్వారా ఆర్డర్ చేసిన స్థితిని వాహన యజమానికి తెలియజేయగల సామర్థ్యం ఉంటుంది.

హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ అమర్చే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి. ఫిట్‌మెంట్ ప్రక్రియలో, కస్టమర్ లేవనెత్తిన ఏవైనా ఫిర్యాదులను మూడు పని దినాలలోపు పరిష్కరించాలి. అలా చేయకపోతే సంబంధిత డీలర్లు లుహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ తయారీదారులపై అథారిటీ అవసరమైన చర్య తీసుకోవచ్చు.

ధీకృత విక్రేత/డీలర్ వాహన యజమాని అంగీకారానికి లోబడి అదనపు ఛార్జీలు చెల్లించి యజమాని నివసించే లేదా అతని వ్యాపార స్థలం ఉన్న చోటహై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ని అమర్చడానికి వాహన యజమానులకు సేవలను అందించవచ్చు.

డీలర్లు తమ షోరూమ్‌లలో హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ కేటాయింపు కోసం వాహన యజమానులు చెల్లించాల్సిన ఛార్జీలను సూచించే డిస్‌ప్లే బోర్డును స్పష్టంగా ఉంచాలి.

× వాహన తయారీదారులఅనుమతి లేకుండా రాష్ట్రంలో హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లను విక్రయిస్తున్న సరఫరా చేస్తున్న డీలర్లు/ఇతర వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు.

డెడ్ లైన్ ఎప్పటివరకు..

× 01.04.2019 కి ముందు రిజిస్టర్ చేయబడిన అన్ని రకాల వాహనాలకు, వాహన యజమానులు 30-09-2025 నాటికి వారి వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ని అతికించుకోవాలి. లేకుంటే సరైన నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలపై కేసులు నమోదు చేయడానికి మోటారు వాహనాల చట్టం, 1988 రూపొందించిన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.× వాహనంపై నంబర్ ప్లేట్ అతికించకుండా వాహన బీమా జారీ చేయబడదని, పునరుద్ధరించబడదని బీమా కంపెనీలు నిర్ధారించుకోవాలి.

× అన్ని కాలుష్య పరీక్షా కేంద్రాలు నంబర్ ప్లేట్ లేకుండా కాలుష్య నియంత్రణలో ఉన్న ధృవీకరణ పత్రాలను జారీ చేయకూడదు/పునరుద్ధరించకూడదు.30-09-2025 తర్వాత రవాణా, పోలీసు శాఖల ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సహా, సరైన అతికించకుండా వాహనాన్ని రోడ్లపై నడపడానికి అనుమతించకూడదు. అతికించని వాహనాలపై కేసులు నమోదు చేయాలి.× రాష్ట్రంలోని అన్ని జిల్లా రవాణా శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సరైన అమర్చని వాహనానికి సంబంధించిన ఎలాంటి లావాదేవీలను అనుమతించకూడదు. 01-04-2019 కి ముందు నమోదు చేసుకున్న అన్ని మోటారు వాహనాలపై హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ సజావుగా అమర్చబడిందని నిర్ధారించుకోవడానికి వారు ఆదేశాలను పాటించాలి.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో తరుగు కోతలు విధించవద్దు: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు కోతలు విధించవద్దని ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ప్రభుత్వం ఎటువంటి లోటూ రానివ్వడం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుకు కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించాలని సూచించారు. తేమ, తాలు పేరిట ధాన్యంలో కోతలు, కటింగ్ వంటివి చేయరాదని అన్నారు. రైతులు ఎక్కువ కాలం కల్లాల వద్ద నిరీక్షించకుండా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా చేసే లారీలు వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లరకు తరలించాలని అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. కరీంనగర్ జిల్లాలో గత పంట సీజన్లలో ఎలాంటి కోతలూ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత యాసంగిలోనూ అదే తరహాలో కొనుగోళ్లు జరపాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కట్టింగ్ విధించవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్లకు సమావేశం నిర్వహించామని తెలిపారు. షెడ్యూల్ హార్వెస్టింగ్ పై కూడా అవగాహన కల్పించామని అన్నారు. కాబట్టి ఈసారి మిల్లర్లకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

# కనిగిరి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనే ముఖ్య ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్జీవో కాలనీ ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీ కాలువల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ కాలువలు లేని చోట వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా పట్టణంలోని గార్లపేట రోడ్డు నుండి ఎన్జీవో కాలనీలోని అంగన్వాడి కేంద్రం వరకు డ్రైనేజీ కాలువ అవసరమని స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారని, స్థానికుల వినతి మేరకు డ్రైనేజీ కాలువను నిర్మించి, అనంతరం అక్కడ సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపడతామన్నారు. మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పట్టణంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, సానిటరీ సెక్రటరీ రహంతుల్లా, మేస్త్రీలు రత్తయ్య ,సుధాకర్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ట్విన్నింగ్ అఫ్ స్కూల్ లో భాగంగా ప్రాథమిక పాఠశాలల సందర్శన

కోరుట్ల మండలంలోని ప్రాథమికొన్నత పాఠశాలలు ట్విన్నింగ్ అఫ్ స్కూల్స్ లో భాగంగా మండలంలోని వివిధ కాంప్లెక్స్ పాఠశాలలు, జిల్లా పరిషత్ బాలికలు కోరుట్ల, జిల్లా పరిషత్ మోహనరావు పేట, ప్రభుత్వ పాఠశాల కోరుట్ల లను గురువారం మండల విద్యాధికారి గంగుల నరేష్ సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థుల మధ్య పరస్పర అవగాహనా,సోదర భావం తోపాటు ఉన్నత పాఠశాలలో వనరులు,ఐఎఫ్పీ ప్యానెల్స్, ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ మొదలగు వాటిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనంద రావు,నల్ల భూమయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు బి. సుమలత, ప్రధానోపాధ్యాయులు నాగుల నరహరి,ఫార్జానా బేగం, పోగుల అంజయ్య,ఉదయరూప, వాజీద్, అజం సి.ఆర్పీలు పి. గంగాధర్,ఏ.దేవేందర్, ఏ.జ్యోతి,ఐ. మన్విత లు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ చట్టం.. ముస్లిమ్స్ సంక్షేమానికి సోపానాలు

డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు,
బిజెపి జాతీయ మండలి సభ్యుడు, పిఎంవికెవై తెలంగాణ రాష్ట్ర కన్వీనర్.

2025 వక్ఫ్ సవరణ' చట్టం.. ముస్లిమ్స్ సంక్షేమానికి సోపానాలని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ మండలి సభ్యుడు, పిఎంవికెవై తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

వక్ఫ్ అంటే ఏమిటి ..?

వక్ఫ్ అంటే ఇస్లాంలో ఇస్లాంలోని మతపరమైన, మరియు దాతృత్వ కార్య క్రమాలకు అవసరమైన సంపదను వక్ఫ్ ద్వారా వచ్చినఆదాయాన్ని ఉపయోగిస్తారు. వక్ఫ్ దానం చేసిన వారిని వాకీఫ్ ( దానకర్తలు ) అని, ఈ సంపదను పర్యవేక్షించడానికినియమించబడిన వ్యక్తిని ముతవల్లి అంటారు. ఇస్లాంలో అతి ముఖ్యమైన పిల్లర్లలో జకాత్ ( ధార్మిక దక్షణ ) వల్ల వక్ఫ్ సంపదముస్లిం మానవ , మాధవ సేవకు ఉపయోగిస్తారు. వక్ఫ్ బ్రిటిష్ కాలం నుండి అనేక రూపాంతరాలు చెందింది. ముసాల్మాన్వక్ఫ్ వాలిడేటింగ్ యాక్ట్, 1913, ముసాల్మాన్ వక్ఫ్ యాక్ట్ 1923, వక్ఫ్ యాక్ట్ 1954, సవరణలు 1959, 64,69, 1984 లో చేయడంజరిగింది. వక్ఫ్ 1954 యాక్టును మర్చి 1995 లో కొత్త యాక్ట్ చేయడం జరిగింది. అలానే 2013 లో సవరణలు ద్వారా వక్ఫ్ కుభారత దేశంలోని ఏ సంస్థకు లేని అధికారం ఇచ్చి అవినీతికి రాచమార్గం వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.

వక్ఫ్ ఆస్తులు , వివరాలు..?

ప్రపంచంలో వక్ఫ్ కు అత్యంత ఆస్తులు ఉన్నది భారతదేశంలోనే. 2024 నాటికీ మొత్తం ఆస్తులు 9.4 లక్షల ఎకరాలు. వాటివిలువ దాదాపు 1.2 ల క్షల కోట్లు ( మార్కెట్ విలువ ఎక్కువే ) ఉన్నది. అందులో 5,32,819 ఎకరాలకు లెక్కలు లేవు లేదాకబ్జాలలో ఉన్నవి . ఇక సచార్ కమిటీ రిపోర్ట్ ప్రకారం వక్ఫ్ ఆస్తుల నుండి ఏడాదికి కనీసం 12,000 కోట్ల ఆదాయం రావాలె కానీ2019లో 163 కోట్లు వస్తే, 2024 మొత్తం దేశంలో కేవలం 1.6 కోట్ల ఆదాయం రావడం ఒక హాస్యాస్పద సన్నివేశం. భారత దేశంలో రక్షణ రంగం, రైల్వేస్ తర్వాత అత్యధిక ఆస్తులు ఉన్నది ఇస్లాం మతపరమైన వక్ఫ్ సంపద. అంగట్లో అన్ని ఉన్నఅల్లుడి నోట్లో శని అన్నట్లు, వక్ఫ్ పేద ముస్లింలకు ఒక వరం కావలిసింది కానీ ఇది ఒక శాపం అయింది.

వక్ఫ్ బోర్డులో ఉన్న ప్ర9న సమస్యలు

1) అధికారం కొండంత, జవాబుదారీ శూన్యం : ముత్తవల్లి సర్వ అధికారాలు. అత్యంత అవినీతిమైన వ్యవస్థ. జవాబుదారీ తనం శూన్యం.

2) కబ్జాలు, కోర్ట్ కేసులు, బందువులకు అప్పగింత

3) కోట్ల ఆస్తులు,పైసల్లో లీజు లేదా రెంటు. 30 ఏండ్లకు లీసులు

4) వక్ఫ్ బోర్డు సభ్యులలో అందరు ఒక సిండికేటే : మొత్తం ఆస్తులు ముస్లిం లోని లీడర్లు, నవాబులు, ఉన్నత వర్గాల హస్తగతం. అత్యధిక ఆస్తులు వారి హాస్పిటల్స్ , మెడికల్ కాలేజీలు , కమర్షియల్ బిల్డిం గ్స్ , అపార్ట్మెం ట్స్ ఇలా "అల్లా ఆస్తులు , అందరు హాంఫట్ '' చేసారు. 8,70,000 (8.7 లక్షల ) ఆస్తుల వివరాలకు బదులు కేవలం 3,30,000 ( 3.3 లక్షల ) ఉన్నవి, మిగతావాటికీ లెక్కలు లేవు.

5) 2013 లో కాంగ్రెస్ పార్టీ గద్దె దిగేటప్పుడు సెక్షన్ 40 తెచ్చింది. ఇది ఒక రాజ్యాంగ ఉల్లంఘన సెక్షన్ 40 ప్రకారం ముత్తావలి, ఎలాంటి ప్రామాణికం లేకుండా భారతదేశ మొత్తాన్ని కూడా వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించే అవకాశం కల్పించారు. ఇంకాఘోరమైన విషయం ఏమిటంటే , భారతదేశంలోని ఏ కోర్ట్ వక్ఫ్ ట్రిబ్యునల్ లేదా ముత్తవలి చర్యలను సమీక్షించే అవకాశంలేకుండా చేసారు.

6) వక్ఫ్ బోర్డులో ముస్లిం వెనకపడ్డ వర్గాలకు, స్త్రీలకు రిజర్వేషన్ లేనందున కేవలం ముస్లింలోని ఉన్నత వర్గాలకే ఆడిందిఆట పాడింది పాట అయింది.

7) వక్ఫ్ పై దేశంలో 40,000 కేసులు ఉంటె, అందులో 10,000 ముస్లిమ్స్ వక్ఫ్ పై వేసిన కేసులే.

వక్ఫ్ బోర్డు సెక్షన్ 40 సృష్టిస్తున్న అరాచకం :

అధికారం కొండంత, జవాబుదారీ తనం శూన్యం. భారతదేశం మొత్తంలో కోర్టులకు పర్యవేక్షణకు అవకాశం లేని ఏకైక చట్టంఅది. తమిళ నాడు లోని ఒక గ్రామం ( తిరుచునాతీరు ) మొత్తం వక్ఫ్ ఆస్తి అని ప్రకటించారు.

3 ) సూరత్ లోని మునిసిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ , ఆవరణ మొత్తం మాదేనని వక్ఫ్ ప్రకటించింది. దేవ భూమి ద్వారకాలో బెట్ ద్వారకాలో రెండు ద్వీపాలు వక్ఫ్ ప్రకటించింది. ) సూరత్ లోని శివ శక్తి సొసైటీలో రెండు ప్లాట్లు వక్ఫ్ అని ప్రకటించి అక్కడ ఒక మసీదు నిర్మాణం చేసారూ. తీరు చందూరు దేవాలయం 600 ఎకరాలు, బెంగళూరులో 600 ఎకరాలు, విజయపురి జిల్లా కర్ణాటకలో 1500 ఎకరాలు, )కర్ణాటక దత్తపీట్ మందిర్ , కర్నటక పాళీపుర టెంపుల్ 600 ఎకరాలు , కేరళలోని క్రిస్టియన్ మిషనరీస్ ఆస్తులు, తెలంగాణలోని 4000 ఎకరాల ప్రభుత్వ , ప్రైవేట్ భూమి , అస్సాం మొరిగోవాన్ లో 400 ఎకరాలు, ప్రయాగరాజ్ లోని చంద్రశేఖర్ ఆజాద్ పార్క్, మహారాష్ట్రలోని మహాదేవ్ మందిర్, ఇలా 2013 లో 9.4 లక్షల ఎకరాలు ఉన్న వక్ఫ్ ఆస్తులను సెక్షన్ 40 అడ్డం పెట్టుకొని వివిధ రాష్ట్రాలలో 36 లక్షల ఎకరాలు ప్రభుత్వ, ప్రైవేట్ భూమి వక్ఫ్ ఆస్తులు అని ప్రకటించి ఒక మహా లిటిగేషన్ అవతారమెత్తింది.

తెలంగాణ రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు, అవస్థలు విశ్లేషిద్దాం

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఆస్తులు 77,538 ఎకరాలు, 33,929 ఆస్తులు, అందులో 57,423 ( 75%) ఎకరాలు కబ్జా, 3500 కేసులు , దాదాపు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం 4 లక్షల కోట్లు ఉన్న ఈ ఆస్తుల వలన వచ్చే ఆదాయం సున్నా. ఉదారణకు చార్మినార్ దగ్గర ఉన్న మదీనా కాంప్లెక్స్ అనే కమర్సియల్ కాంప్లెక్స్ వక్ఫ్ ఆస్తి, కోట్ల ఆదాయం వస్తున్నా వక్ఫ్ సంస్థకు ఇచ్చే రెంట్ ఏడాదికి 10,000 కూడా లేదు. తెలంగాణాలో కబ్జా అయిన భూముల్లో అత్యధికంగా బడా నేతల, బడా వ్యాపారుల ప్రైవేట్ మెడికల్ కాలేజీలు, ప్రైవేట్ హాస్పిటల్స్, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్ లు , కంపెనీలు ఉండటం విశేషం. కొన్ని నామ మాత్రం లీజు , అత్యధికంగా కబ్జా.అందుకే వీరి నుండి వ్యతిరేకత.

సచార్ కమిటి ,వాటి సిఫార్సులు

2005 అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ సచార్ కమిటీ ముస్లిమ్స్ ఆర్థిక, సామజిక, విద్య ఎదుగుదలకు అధ్యాయానికి ఏర్పాటు చేసిన కమిటీ .

1) వక్ఫ్ ఆస్తుల నుండి ఏడాదికి కనీసం 12,000 కోట్ల ఆదాయం రావాలి, కానీ కేవలం 163 కోట్లు మాత్రమే వస్తుంది ( 2024 లోకేవలం 1.6 కోట్ల ఆదాయం )

2) ముత్తవాలి పనితీరు పారదర్శకంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి

3) రికార్డులు మొత్తం పారదర్శకంగా ఉండాలి

4) వక్ఫ్ బోర్డులో ఏ మతం వారు అయినా టెక్నికల్ నిపుణలను నియమించాలి

5) బోర్డులో మహిళలు, వెనకపడ్డ వర్గాలు, ముస్లింలలో ఉన్న ఇతర తెగలు ( షియా, అఘకాని, ఇస్నాలియాస్, బోరా ) స్థానం కల్పించాలి

6) జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారులను కౌన్సిల్ , బోర్డులలో స్థానం కల్పించాలి.

7) వక్ఫ్ బోర్డును ఫైనాన్సియల్ అడిట్ పరిధిలోకి తేవాలి..

ఈ సూచనలు కేవలం ముస్లింల అభివృద్ధి కొరకు సూచించినవి. ఇతర ఇస్లామిక్ దేశాలలో వక్ఫ్ ఎలా నిర్వహించబడుతుంది.సౌదీ అరేబియా, టర్కీ, ఇరాక్, ఇరాన్, ఒమాన్, మలేసియా, ఇండోనేషియా లాంటి అనేక దేశాలలో ఇండియన్ కంటే వక్ఫ్ఆస్తులు చాల తక్కువ. అలానే అత్యధిక దేశాలలో ప్రభుత్వ అధికార యంత్రాంగ పరిధిలోనే వక్ఫ్ నడుస్తున్నవి. ప్రత్యేక ప్రతిపత్తి అంటూ ఎక్కడ లేదు.

యూనిఫైడ్ వక్ఫ్ నిర్వహణ, సాధికారత, సమర్థత మరియు అభివృద్ధి చట్టం (2025 ) ద్వారా ముస్లిం సమాజానికి కలిగే లాభాలు

× పారదర్శకత పెంపు: వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, డిజిటల్ రికార్డింగ్.

× ఆర్థిక సద్వినియోగం: వక్ఫ్ ఆస్తుల ఆదాయాన్ని సామాజిక, విద్యా అభివృద్ధికి వినియోగించడం.

× అక్రమ ఆక్రామణల నివారణ: ఆక్రమణలపై కఠినచర్యలు, చట్టపరమైన రక్షణ.

× పరిపాలనా సామర్థ్యం : వక్ఫ్ బోర్డుల పనితీరులో సమర్థత, సమన్వయం.

× మహిళలకు సమాన హక్కులు: వక్ఫ్ నిర్వహణలో మహిళా ప్రాతినిధ్యం. ముస్లిమ్స్ లోని వెనుకపడ్డ వర్గాలకు, అల్పసంఖ్యాక వర్గాలు అయిన షియా , అఘకాని, బోరా, ఇస్మాయిలి వర్గాలకు ప్రాతినిధ్యం.

× సాంస్కృతిక, సామాజిక అభివృద్ధి: పేద ముస్లింలకు విద్యా, ఆరోగ్య పరిరక్షణకు వక్ఫ్ ఆదాయం.

× తిరస్కరణ, ఆడిట్ వ్యవస్థ: వక్ఫ్ బోర్డుల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఫిర్యాదు అవకాశం.

× ఆడిట్ నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంచడం.

ముగింపు:

2025 వక్ఫ్ చట్ట సవరణలు ముస్లిం సమాజానికి ఆర్థిక, సామాజిక, విద్యా పరంగా మెరుగైన అవకాశాలు కల్పిస్తాయి. పారదర్శకత పెంపు, అక్రమ ఆక్రమణల నివారణ, మహిళలకు సమాన హక్కుల కల్పన వంటి మార్పులు సమాజ అభివృద్ధి దిశగా మంచి అడుగులు.

ముగించే ముందు, ఇప్పటి వరకు వక్ఫ్ చట్టం కేవలం నాయకులకు, ధనిక వర్గాలకు, ఆక్రమణ దారులకు ఒక అడ్డాగా మారింది. అల్లాహ్ పేరుతో పేదవర్గాల చేరవలసిన ఫలాలు ధనిక ముస్లిం వర్గాలు కొల్లగొట్టాయి. మోడీ గారు అల్లాహ్ ఆస్తులు ముస్లింవర్గాలలోని పేద వర్గాలు, మహిళలకు అందాలనే ప్రయత్నమే ఈ సవరణలు. ఇందు వలన హిందూసమాజానికి కానీ, ఇతరమతస్థులకు కానీ వచ్చే లాభం ఏమి లేదు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస అనే స్ఫూర్తే ఈ సవరణల ప్రధాన ఉద్దేశం.

## జర్నలిస్టుల ముసుగులో అబద్ధాలు చెపుతామంటే ఊరుకునేది లేదు

### బీఆర్ఎస్ అక్రమ డబ్బుతో యూ ట్యూబ్ ఛానెల్స్ ను పెంచి పోషిస్తోంది
### జర్నలిస్ట్ ముసుగులో ఉన్న బీఆర్ఎస్ పెయిడ్ బ్యాచ్ కి మెట్టు సాయి కుమార్ హెచ్చరిక

హైదరాబాద్ ఏప్రిల్ 10జర్నలిస్టుల ముసుగులో అబద్ధాలు చెపుతామంటే ఊరుకునేది లేదని జర్నలిస్ట్ ముసుగులో ఉన్న బీఆర్ఎస్ పెయిడ్ బ్యాచ్ కి ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ హెచ్చరించారు. బీఆర్ఎస్ అక్రమ డబ్బుతో యూ ట్యూబ్ ఛానెల్స్ ను పెంచి పోషిస్తోందని ఆరోపించారు. గురువారం గాంధీ భావన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వాన్ని విమర్శించినా, తిట్టినా పర్లేదు జర్నలిస్టుల పేరుతో అబద్ధాలు ప్రచారం చేస్తామంటే ఊరుకోం అన్నారు. జర్నలిస్టుల ముసుగులో కొందరు బీఆర్ఎస్ తొత్తులు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లుతున్నారు పొద్దునే లేస్తే చాలు ముఖ్యమంత్రిని ఎలా తిట్టాలి అనే ఆలోచిస్తున్నారు 33 యూ ట్యూబ్ ఛానెల్స్ పెడితే బాగుండని కేటీఆర్ అన్నారు యూ ట్యూబ్ ఉచ్చులో పడి ఇబ్బంది పడేది కేటీఆర్ మాత్రమేకొందరు జర్నలిస్టుల వల్లనిజమైన జర్నలిస్టుల పరువు పోతోందన్నారు.కొందరు జర్నలిస్టులు బీఆర్ఎస్ తొత్తులుగా, పేటీఎం బ్యాచులుగా, పెయిడ్ వర్కర్లుగా పనిచేస్తున్నారు జర్నలిస్టుల పేరుతోకొందరు చేస్తున్న అక్రమాలు మామూలుగా లేవుజర్నలిస్టుల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను కొందరు ఇబ్బందులు పెడుతున్నారుతెలంగాణ ఉద్యమంలోజర్నలిస్టుల పాత్ర మరవలేంఅమ్మాయిలను ఇబ్బంది పెట్టి కేసులైన వాళ్లు కూడా ప్రభుత్వం జర్నలిస్టుల గొంతు నొక్కుతోంది అంటే ఏం చేయాలి జర్నలిజం వ్యవస్థను కొందరు చిల్లర వ్యక్తులు దిగజారుస్తున్నారు.జర్నలిస్టులు సమాజ మంచికోసం ప్రాణాలు అడ్డుపెట్టి తెగించేవాళు ౹కొందరు జర్నలిస్టులు కావాలంటే బీఆర్ఎస్ పార్టీలో చేరండి జర్నలిస్టుల ముసుగులో అబద్ధాలు చెపుతామంటే ఊరుకునేదని హెచ్చరించారు.

## బాల్య వివాహాలను... ఆరికడదాం.



డుంబ్రిగూడ మండలంలోగల కొల్లాపూటు పంచాయితీ పరిధిగల బిట్రగండ, నందివలస,మున్నిగూడ గ్రామాల యూత్ సభ్యులకు, కిషోర్ బాలికలకు బుధ గురువారం రెండు రోజులు పాటు డీకే ఆస్ట్రియా గిరి వికాసం ప్రాజెక్టులో భాగంగా నేచర్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ జె. సింహాచలం, కొండప్ప, కావ్య, హిమ బిందు, ముత్తి, సమన్వయంతో గ్రామాలలో ఉన్న యువతి యువతకు బాల్య వివాహాల వల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అలాగే కొండప్ప మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకుంటే చట్టరిత్యం నేరం అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా యూత్ కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. మత్తు పానీయాలకు,చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యం పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిట్రగండ అంగన్వాడి కార్యకర్త జె.అప్పలమ్మ, నందివలస అంగన్వాడీ కార్యకర్త జె. బాలమతి, ఉప సర్పంచ్ వి .భీమన్న, కమిటీ సభ్యులు కనకరాజు, శంకర్, యువతి యువత తదితరులు పాల్గొన్నారు

## దేశానికే రోల్ మోడల్ గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి
### ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

ఃమంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్ గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేష్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

## ప్రజాస్వామ్యం,రాజ్యాంగ రక్షణ జై సంవిధాన్ లక్ష్యం

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు

కోరుట్ల రూరల్, : ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల రక్షణే జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ యాత్ర లక్ష్యమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు అన్నారు.కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అయిలాపూర్, ధర్మారం గ్రామాల్లో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు పాల్గొని అయిలాపూర్ గ్రామ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేయించి, అయిలాపూర్ గ్రామ వీధులు గుండా ధర్మారం గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మన రాజ్యాంగం అందించిన సమానత్వం, న్యాయం వంటి విలువను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి స్వాతంత్రం కోసం పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ చరిత్రను నవతరాలకు గుర్తు చేయడానికి జై బాపు కార్యక్రమం చేపట్టిందని, అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను కూడా ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం విస్మరిస్తుందని మండిపడ్డారు.పేద ప్రజలు అనుభవిస్తున్న ఫలాలన్నీ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోనివేనని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు దోడ రంజిత్ రెడ్డి ,పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు నగునూరి గంగాధర్, ఏలేటి పుల్లారెడ్డి, గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, చింతకుంట సంజీవ్ రెడ్డి, దోడ బాపురెడ్డి, శుభాష్ రెడ్డి, కరిపెల్లి అజయ్ రెడ్డి, ముక్కెర రాజేష్, మారంపెల్లి శంకర్, లింగంపెల్లి రాజం, మారంపెల్లి ముత్తయ్య, మారంపెల్లి అంజయ్య, మారంపెల్లి రాములు, కుంటాల ముత్తయ్య, లింగంపెల్లి అంజయ్య, మంచోడు రాజేందర్, వేల్పుల రాజు, వేల్పుల రణధీర్, రసూల్, ఎలైజర్, కుర్మ తిరుపతి పల్లపు అశోక్, తోట్ల మహేష్, అదీబ్, శివ, మధు, ముకేశ్, ఉపేందర్, అశోక్, ఆరిఫ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐకేపీ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి:**నరసాయపల్లి గ్రామంలో గల ఐకేపీ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిక్షేత్రస్థాయిలో పరిశీలించారు..సెంటర్ సిబ్బందితో మాట్లాడి అకాల వర్షాలు వస్తే రైతులు ఇబ్బంది పడతారని మండల కేంద్రం లో నుండి టార్పాలిన్ కవర్ లు తెచ్చుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల కి అధిక ప్రాధాన్యత నీస్తూ బోనస్ కూడా ప్రకటించినందున సన్న బియ్యం ఎవరు కూడా దళారుల చేతికి వెళ్లకుండా ప్రభుత్వ వరిధాన్య కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధరతో పాటు బోనస్ సైతం పొందాలని రైతులకు తెలిపారు.

సెంటర్ చుట్టుపక్కల హార్వెస్టింగ్ అవుతున్న వరిదాన్య వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు.

ఈ కేంద్రంలో తేమ శాతం రాగానే సన్న, దొడ్డు రకం వరి ధాన్యం లోడ్ చేసేటప్పుడు వేరువేరుగా ఏలాంటి పొర పాట్లు తావివ్వకుండా వరి ధాన్యం సాధ్యమైనంత వరకు సపరేట్ వాహనం లోనే లోడ్ చెయ్యాలని సూచించారు. మిల్లర్ సైడ్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ధాన్యం తూకం లో ఎలాంటి పొర పాట్లు తావివ్వకుండా, తాలు తీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చెయ్యాలని ఆదేశించారు.

సెంటర్లో గన్ని బ్యాగ్ లు, సుతి ల్ ధారాలు, వేయింగ్ మిషన్స్, వేసవికాలం దుష్ట తాగునీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షం, వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పంటల ప్రాథమిక వివరాలను అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎంపీడీవో, సెంటర్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

# జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ పాదయాత్రను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

## కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కైలాష్ బి కుమార్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఏకతాటిపై వచ్చి ముందుకు నడవవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ,గోశామహల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కైలాష్ బి కుమార్ పేర్కొన్నారు.ఈమేరకు. గురువారం జాంబాగ్ డివిజన్, పటేల్ నగర్,కమిటీ హాల్ లో కాంగ్రెస్ పార్టీ జాంబాగ్ డివిజన్ ఇంచార్జి సికే.మూర్తి అధ్యక్షతన,డివిజన్ కమిటీ నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జనరల్ సెక్రెటరీ కైలాష్ బి కుమార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అరువులైన వారికి అందుతున్నాయా లేదా అని గడపగడపకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. అదేవిధం త్వరలో ప్రారంభం కానున్న జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు గోశామహల్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజయ్ కుమార్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,బి.వెంకటేష్,ఎండి.ఖధీర్, దాసరి రాజ్ కుమార్,సయ్యద్ యూసుఫ్, మొహమ్మద్ ఇఫ్తేకార్ ఆలీ, సుభాష్ లడ్డు,జుబేద్ ఖాన్,చైతన్య,నర్సింహ,సదానందం తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా సి ఉమా గౌరీ




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 10:**
మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని
జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో "వేడి-ఆరోగ్యం/హీట్‌వేవ్" పై జిల్లా లోని ప్రాథమిక /పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు సమావేశం నిర్వహించబడింది.
ఈ సమావేశాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి
డా సి ఉమా గౌరీ , అధ్యక్షత వహించారు.ఈ సమావేశం తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం మరియు వాటి
వల్ల జరిగే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొనే విధానాలపై దృష్టి పెట్టింది.
టాస్క్ ఫోర్స్ సమావేశంలో,
అధిక ఉష్ణోగ్రతల సందర్భాల్లో ఆరోగ్య సౌకర్యాలకు మరియు ప్రాథమిక సేవలకు సమర్థమైన యాక్సెస్ కల్పించడం పై చర్చలు జరిగాయి.
అధిక ఉష్ణోగ్రతలు,జాగ్రత్తల గురించి సమయానికి ముందస్తు ప్రజలకు హెచ్చరికలను ఆరోగ్య సౌకర్యాలకు మరియు వారి
ఇన్-చార్జీలకు అందించడంపై నిర్ణయాలు తీసుకున్నారు.
అంబులెన్సులు, ప్రాథమిక ఆరోగ్య సేవలు, నీరు, ఐస్ ప్యాక్స్, వంటి సామగ్రితో సేవలను అందించడానికి అవసరమైన ముందస్తు చర్యలపై పై కూడా చర్చించారు. రెవెన్యూ, వ్యవసాయం, నీరు మరియు శానిటేషన్, కృత్రిమ పోషణ, గ్రామీణ అభివృద్ధి, విద్య, ఐసిడిఎస్, వాతావరణం, సంక్షేమం మరియు కాలుష్య నియంత్రణ బోర్డు వంటి ఇతర లైన్ డిపార్ట్‌మెంట్‌లతో సమన్వయం ఏర్పరచుకోవడానికి సూచించారు.
వేడి ప్రభావాలకు ఎక్కువగా దారితీసే మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు బయట జరిగే బహిరంగ కార్యక్రమాల వంటి హాట్ స్పాట్లను గుర్తించడం ఎంతో అవసరమని డా సి ఉమా గౌరీ తెలిపారు . ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య సేవలను, శీఘ్ర శీతలీకరణ చర్యలను సమర్థంగా ఏర్పాటు చేయడం గురించి కసరత్తు చేయాలని నిర్ణయించుకున్నారు.
ఈ సమావేశంలో,
నోడల్ అధికారి మరియు
నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి
డాక్టర్ మల్లీశ్వరి,
మల్కాజ్గిరి డివిజన్ల డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, డాక్టర్ శోభా రాణి,
వెక్టర్ వ్యాధుల జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి,
ఎన్యూఎచ్ఎం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా గీత
మాతాశిశువు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ చంద్రకల,
జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు:: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఏప్రిల్ 10:- (ప్రజాబలం ప్రతినిధి)**ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.
ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు (సిరిసిల్ల 2, వేములవాడ 2) ఏర్పాటు చేస్తున్నామని, 995 మంది అభ్యర్థులు మరియు 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 1 సెంటర్ సిరిసిల్ల లో ఏర్పాటు చేస్తున్నామని, 264 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని అన్నారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి , పోలీసు, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పని వేళలు మార్చడంలో కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష ఎందుకు?

## కొత్తగూడెంలో ఒక విధానం, మందమర్రిలో మరో విధానమా?

## -సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 10:**మంచిర్యాల జిల్లా మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్టర్ కార్మికుల ముఖ్యుల సమావేశం రాయమల్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దూలం శ్రీనివాస్ ఎస్సీ కేవస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఉక్కపోత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చడంలో అధికారులు వివక్షను చూపించడం సరికాదని, అలాగే వారికి ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, తాగేందుకు చల్లటి మంచినీళ్లు అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సివిక్ కాంటాక్ట్ కార్మికులు అధికారుల, పర్మినెంట్ కార్మికుల కాలనీలను నిత్యం శుభ్రం చేయడంలో కీలక పాత్ర వ్యవహరిస్తున్న, ఆ కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడడంలో మాత్రం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సబబు. కార్మికులు ఈ ఎండల వల్ల శరీరాలు డిహైడ్రేషన్ బారిన పడుతూ, కండ్లు తిరగడం, వాంతులు చేసుకోవడం లాంటి పరిస్థితులు కూడా కార్మికులు ఎదుర్కొంటున్నారు. కొత్తగూడెంలో గత మూడు రోజుల నుండి కార్మికుల పని వేళలు మార్చి కాంట్రాక్టు కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నప్పటికీ మందమర్రి డివిజన్లో మాత్రం అధికారులు అమలు చేయడంలో వివక్షను చూపిస్తున్నారు. అధికారులకు ఇప్పటికే సిఐటియుగా అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. కొత్తగూడెంలో అమలు చేసినప్పుడు ఇక్కడి అధికారులు ఎందుకు అమలు చేయడం లేదు. ఏరియాకు ఒకలాగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. వెంటనే అధికారులు స్పందించి సివిక్ ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చి, కాంట్రాక్టు కార్మికులందరికీ ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను , పని స్థలాలలో త్రాగడానికి చల్లని మంచినీటిని సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాయమల్లు ఎస్సీ కేవస్ సిఐటియు ఫస్ట్ జోన్ ఫిట్ కమిటీ అధ్యక్షులు, రమేష్, సది, అప్పారావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భాగస్వామ్య గ్రామీణ అంచనాపై అవగాహన



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 10** జమ్మికుంట మండలం మోత్కులగూడెంలో ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) గ్రామీణ విశ్లేషణాత్మక తులనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నుండి విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్,అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పిఆర్ఏ లో విద్యార్థులు సోషల్ మ్యాపింగ్ వెన్ రేఖ చిత్రాలు వంటి వివిధ భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించి స్థానిక సంఘంతో సమావేశమయ్యారు. ఈ పద్ధతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులు, వనరుల పంపిణీ, సమాజ గతిశీలతను అర్థం చేసుకోవడంలో సాయపడుతుంది అన్నారు. విద్యార్థుల ప్రయత్నాలు ఈ ప్రాంతంలో స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి కీలక సమస్యలను, అవకాశాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ విద్యార్థులు మూడు నెలలుగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ప్రదర్శించి రైతులకు, ప్రజలకు వివరించారు. డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ భూపాలరాజ్, రైతు వ్యవసాయ అనుభవ కార్యక్రమం కో-ఆర్డినేటర్ శ్రీకర్ రెడ్డి, శాస్త్రవేత్త డా,,మహేష్, కెవికె కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్, అశోక్ మార్గదర్శకత్వంతో విద్యార్థులు సాయి వెన్నెల, కీర్తన, అభినయ, వందన, విశేష ప్రీతి, అనూష, మేఘన, అభినయ, దక్షిత, సాయి ప్రసన్న, హరిణి, హారిక, హర్షిత, శృతి, వర్షిత, నిషా, సద్విత, మల్లీశ్వరి తదితరులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# నల్లా నీటికు మోటర్లు బిగిస్తే...కనెక్షన్ కట్

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి:ఏప్రిల్ 10,** నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. జలమండలి ప్రధాన కార్యాలయంలో ఓ అండ్ ఎమ్ సీజీఎం, జీఎంలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృథా చేయకూడని విజ్ఞప్తి చేశారు. అలాగే నల్లాలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు.వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు సాధ్యమైన అన్ని మార్గాలపై జలమండలి ప్రత్యే దృష్టి సారించింది. ఇప్పటి వరకు తాగునీరు సరఫరాలో ఎలాంటి కొరత లేనప్పటికి కొందరు వినియోగదారుల తీరుతో లో ప్రెషర్ (తక్కువ ఒత్తిడి)తో నీటి సరఫరా సమస్య ఉత్పన్నం కావడాన్ని జలమండలి సీరియస్‌గా పరిగణించింది. నల్లాకు అక్రమంగా మోటర్లు బిగించే కనెక్షన్ దారులపై కొరడా ఝులింపించాలని నిర్ణయించింది. జరిమానాలు, మోటర్ సీజ్‌కు సిద్ధమైంది. కొందరు నల్లా లకు మోటర్లు బిగిస్తుండటంతో 60 శాతం కనెక్షన్ దారులకు హైప్రెషర్‌తో సమృద్ధిగా నల్లా నీరు సరఫరా, మోటరు లేని 40 శాతం వినియోగదారులల్లో 20 శాతం సాధారణంగా, మరో 20 శాతం లో?పెష్రర్‌తో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో మెట్రో కస్టమర్ సెంటర్(ఎంసీసీ)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటి మాదిరిగానే నల్లా నీటి విడుదలలో సమయ పాలనా పాటిస్తున్నా.. లో ప్రెషర్ ఫిర్యాదుల తాకిడి ఎగబాగుతుండంతో ఇటీవల జలమండలి వాస్తవ పరిస్థితిపై థర్డ్ పార్టీ ద్వారా ఆరా తీసింది.నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తున్నట్లు గుర్తించింది. నీటి పెష్రర్ కోసం కోసం వినియోగించే సాధారణ మోటర్లతోపాటు తాజాగా మార్కెట్‌లో వచ్చిన ఆటోమెటిక్ మెటర్ల కూడా వినియోగిస్తుండటంతో హైస్పీడ్ ప్రెషర్ పెరిగి దిగువ, చివరి కనెక్షన్‌దారులకు?నీటిసరఫరా అంతంతమాత్రంగా తయారైనట్లు బయటపడింది. నల్లాలకు బిగించే సాధారణ మోటర్లు ఆన్ చేస్తే పనిచేస్తుండగా, ఆటోమెటిక్ మోటర్లు నల్లా సరఫరా ప్రారంభంకాగానే ఆటోమెటిక్‌గా పనిచేయడం ప్రారంభిస్తుండటంతో మిగితా కనెక్షన్లకు పెష్రర్ కూడిన నీటి సరఫరా సమస్యగా తయారైంది.జలమండలి ద్వారా సరఫరా జరిగే నల్లా నీరు లో పెష్రర్‌తో కాకుండా ఎప్పటిక మాదిరిగానే సరఫరా జరిగే విధంగా జలమండలి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రెండు రోజుల క్రితం లో ప్రెషల్ ఫిర్యాదులు అధికంగా గల ఓ అండ్ డివిజన్ 6లోని సుమారు 110 లైన్‌మెన్లతో ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక జూమ్ మీటింగ్ నిర్వహించారు. లో పెష్రర్ నీటిసరఫరా కారణాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో నీటి సరఫరా, ప్రస్తుతం నీటి సరఫరా ఎంజీడీలు, సమయాల్లో ఎలాంటి తేడా లేనప్పటికి కొన్ని కనెక్షన్‌కు 80 శాతం నీరు, మరికొని కనెక్షన్లకు 20 శాతం నీరు సరఫరా కావడమేమిటని ప్రశ్నించారు. మోటర్లు బిగించే నల్ల కనెక్షన్ల దారులను గుర్తించి, తక్షణమే మోటర్లను సీజ్ చేసి జరిమానా విధించాలని సూచించారు. అదే విధంగా అన్నీ సర్కిల్ సీజీఎం, డివిజన్ జీఎం, డీజీఎం, సెక్షన్ మేనేజర్లతో కూడా జూమ్ మీటింగ్ నిర్వహించి నీరు సరఫరాలో సాధారణ ప్రెషర్ ఉండే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేకంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో కార్యాచరణ ప్రకటించారు.

## ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా.ప్రజాబలం ప్రతినిధి:** ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల

లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు.

వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను మరియు దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు.

తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు.

మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన

ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.

దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్

వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది.

ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు.

గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు.

ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున ఈ రోజు కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జెండా వెంకటపూర్ లో బడిబాట కార్యక్రమం






ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 10 : మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని జెండా వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని కొత్తపల్లిలో గురువారం రోజున ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సునిత మాట్లాడుతూ... గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను వచ్చే విద్యా సంవత్సరానికి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించినట్లయితే సకల సౌకర్యాలతో కూడిన ఉచిత విద్య,ఉచిత ఆహారం, పాఠశాల యూనిఫాం, ఉచిత పుస్తకాలను అందజేస్తాం అని ప్రైవేటు పాఠశాలల కంటే మేరుగైన విద్యాబోధన నిర్వహిస్తామని తల్లిదండ్రులకు తేలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.శ్రీకర్, సిఆర్పి సిహెచ్.ప్రవీణ్, శంకరమ్మ,తిరుమల. ఆశకార్యకర్త గురులక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువత పాల్గొన్నారు.






## స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం,రాజ్యాంగాన్ని కాపాడుకుందాం కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 10** ఏఐసీసీ పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల నియోజకవర్గంలో దండేపల్లి మండలంలోని కన్నేపల్లి, గూడెం,నంబాల గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్,ఈ కార్యక్రమం దండేపల్లి మండల ఇంచార్జీ రామగిరి బానేష్,జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు,పార్టీ నాయకులు ముత్యాల శ్రీనివాస్, ముత్తె నారాయణ,బొడ్డు కమలాకర్,కంది సతీష్,ఆకుల తిరుపతి,గోపతి పుష్పలత, పోతరాజు శ్రీనివాస్,కడ్తల లచ్చన్న,తోట రాజయ్య,గోపథి రాకేష్,మండల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తాహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్

వికారాబాద్, తాసిల్దార్ కార్యాలయంలో విద్యుత్తు మరమ్మత్తులతో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.గురువారం తహసిల్దార్ కార్యాలయాన్ని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఫైల్స్, రికార్డు గదిని కలెక్టర్ పరిశీలించారు. పహానీల స్కానింగ్ ప్రక్రియ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్ ఇతర సామాగ్రిని తొలగించవలసిందిగా తహసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. కార్యాలయంలో అవసరాల మేరకు ఫ్యాన్లు సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో దివ్యాంగుల ఉపాధి నిమిత్తం ఏర్పాటుచేసిన స్టాల్ ను కలెక్టర్ పరిశీలించారు.తరువాత ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించి కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని డిఆర్డిఓ శ్రీనివాసు కు కలెక్టర్ సూచించారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్లాట్ బుకింగ్

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 10:**రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్లలు పారదర్శకంగా, అవినీతి రహితంగా, సులువుగా, తక్కువ సమయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్లాట్ బుకింగ్ పద్ధతిని ప్రవేశపెట్టిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు.

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానాన్నిగురువారం నుండి అమలు పరుస్తున్న ప్రక్రియను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారికి అనుకూలమైన తేది, సమయాన్ని %registration.tlangana.gov.in% వెబ్ సైట్ లో ఎంపిక చేసుకుని రిజిస్ట్రేషన్లకు వచ్చే విధంగా ప్రభుత్వం వెసలుబాటు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కొన్ని సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రక్రియలో భాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ద్వారా నిర్వహిస్తున్నరిజిస్ట్రేషన్ విధానాన్ని కలెక్టరు వివరింగా పరిశీలించారు. ఇందులో భాగంగా ఈరోజు ఎన్ని స్లాట్ లు బుక్ అయ్యాయని కలెక్టరు సబ్ రిజిస్ట్రారర్ ను అడిగి తెలుసుకున్నారు. స్లాట్ బుకింగ్ విధానంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏలా జరుగుతుందని ఆన్ లైన్ లో క్షణ్ణంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెబ్ సైట్ మాడ్యూల్స్ ను ఆన్ లైన్ ప్రక్రియలో దశల వారిగా ఏవిధంగా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దస్తావేజుల రిజిస్ట్రేషన్, ఆన్ లైన్ ఫోటో, స్కానింగ్ చేసే విధానాన్ని కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తహసీల్దారు స్వామి, తదితరులు పాల్గొన్నారు.





## గుండెలో గావ్ చలో బస్తీ చలో ప్రోగ్రాంను గుండె ఇంచార్జ్ గడికప్పుల సురేందర్

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 10 :** బిజెపి పార్టీ అధిస్థానం మేరకు గావ్ చలో బస్తి చలో ప్రోగ్రాం ను గూడెం గ్రామంలో నిర్వహించి నరేంద్ర మోడీ పథకాల గురించి ప్రజలకు గుండె ఇంచార్జ్ గడికప్పుల సురేందర్ వివరించడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ అధిస్థానం మేరకు గావ్ బస్తీ చలో ప్రోగ్రాం గుండెలో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారు బూత్ అధ్యక్షుడు కానుగంటి కుమార్,వల్లంబట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తోట వెంకటేష్, కార్యకర్తలు బిలకూరి రమేష్, చింతం తిరుపతి,తుల రాజయ్య, చుంచు గోపి,మల్లేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సింహ గర్జనని ఖండిస్తున్న వేములవాడ నియోజకవర్గ మున్నూరు కాపు కుల బాంధవులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మున్నూరు కాపుల సింహగర్జనను నిర్వహించుటకై సన్నాహక సమావేశమును ఈ నెల 13వ తేదీన నిర్వహిస్తున్నారు. ఇట్టి సన్నాక సమావేశమును, సింహ గర్జన సమావేశంలో కొండ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశంలో వేములవాడ నియోజకవర్గ మున్నూరు కాపు కుల బాంధవులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు అపెక్స్ కమిటీ చైర్మన్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఏకపక్షంగా రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహించడం సరైనది కాదు అని తెలియజేస్తూ వేములవాడ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర స్థాయి సింహ గర్జనని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు కుల బాంధవుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ మున్నూరు కాపు కుల సంఘ సభ్యులకు, కుల బాంధవులకు, కుల పెద్దలు, నాయకులు ఇట్టి సమావేశానికి హాజరై సింహ గర్జన పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండా దేవయ్య కులానికి కట్టుబడి ఉండి ఏ ప్రభుత్వం ద్వారా అయినా కులానికి మరియు ప్రభుత్వానికి వారధి లాగా ఉంటూ సామాజిక సేవలు అందించే లాగా మీ ప్రవర్తన ఉండాలని కుల పెద్దల సూచనలు చేస్తూ మీరు చేస్తున్న కొన్ని కార్యక్రమాలు మీకు నచ్చిన వ్యక్తులతో నిర్ణయం తీసుకోవడం సరియైనది కాదంటూ అలాంటి సమావేశాలు నిర్వహించడం కూడా సరి అయినది కాదు అని మున్నూరు కాపు సంఘ సభ్యులు సమావేశంలో తెలియజేశారు. ఇప్పటికైనా కొండ దేవయ్య కులం పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే కుల బంధువులు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని ఈ సమావేశం ద్వారా కుల పెద్దలందరూ ముక్తకంఠంతో సింహగర్జనను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కుల పెద్దలు కుల సంఘ నాయకులు వేములవాడ పట్టణ సంఘ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, తూర్పు సంఘం అధ్యక్షులు కూరగాయల కొమురయ్య, కార్యవర్గ సభ్యులు పటేల్ సంఘం అధ్యక్షులు సారా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు నామాల పోశెట్టి, నామాల లక్ష్మీరాజ్యం, బింగి మహేష్, పుల్కం రాజు, చిలుక రమేష్, గోపు బాలరాజు, రైకన్నపేట క్రాంతి, ఎర్రం రాజు, చెరుకు శంకర్, కోయినేని బాలయ్య, తోట రాజు, కూరగాయల ఆగయ్య, విద్యాసాగర్, ఎర్రం ఆగయ్య, సాయిని అంజయ్య, గోలి తిరుపతి, గురువయ్య కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ ల్లో “నో స్టాక్” పరిస్థితి రావద్దు

### పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్

హైదరాబాద్ ఏప్రిల్ 10 ;పెట్రోల్ బంక్ ల్లో నో స్టాక్ బోర్డు పెట్ట వద్దని,ఇంధన నిల్వలు ఐపోక ముందే..తగినంత ఇంధనం నిల్వ చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.గురువారం నాడు ఆయన నల్లగొండ లో మాట్లాడుతూ.. హైదరాబాద్ కు 100,150 కిలో మీటర్ల పరిధి వరకు ఆయా పెట్రోల్ బంకు ల డిమాండు అనుసారం చమురు సంస్థలు ఎప్పటికప్పుడు ..అవసరం మేరకు ఇంధనం సరఫరా చేస్తున్నాయని రఘునందన్ తెలిపారు.ఐతే పెట్రోల్ బంక్ నిర్వాహకుల ఉదాసీనత వల్లనో, నిస్తేజం వల్ల ఒక్కో సారి పెట్రోల్ బంక్ ల్లో ఇంధనం టైం కి చేరక,అందక కొన్ని పెట్రోల్ బంక్ ల్లో నో స్టాక్ బోర్డు పెట్టే పరిస్థితి నెలకొనే అవకాశం లేకపోలేదని రఘునందన్ అభిప్రాయపడ్డారు.అందుకే పెట్రోల్ బంకు ల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ.. నో స్టాక్ బోర్డు పెట్టే పరిస్థితి తలెత్తకుండా యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ అన్నారు. పలు ప్రాంతాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం ఐన నేపథ్యం లో.. లారీలు, ట్రాక్టర్ల కు తగినంత ఇంధనం అవసరం ఉంటుంది కాబట్టి,పెట్రోల్ బంక్ ల్లో ఇంధన నిల్వలు సిద్ధం గా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని రఘునందన్ స్పష్టం చేశారు

# బిజెపి పాలిత రాష్ట్రాలలో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు, ప్రభుత్వ విప్ ఆది.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి, ( ప్రజాబలం ),** గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మరియు ప్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్దపీట వేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరఫున అందిస్తున్నామని తెలిపారు.



రైతులకు ఏకకాలంలో 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించా లనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్కు బోనస్ గా 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ దుకాణాలలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ పై బిజెపి పార్టీ రాజకీయం చేస్తుందని అన్నారు. కొందరు ఫ్లెక్సీలు కట్టే మేం పంపిణీ చేస్తున్నమని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మీ బీజేపీ పాలిత రాష్ట్రాలలో సన్నబియ్యాన్ని ఎందుకు పేద ప్రజలకు పంపిణీ చేయడం లేదని ఆయన బిజెపి పార్టీని సూటిగా ప్రశ్నించారు. రైతులు, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మి సొమ్ము చేసుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మేజర్ మీనాక్షి గ్రేస్ ను సన్మానించిన ఎమ్మెల్యే వివేక్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 10:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం బుద్ధారం గ్రామానికి చెందిన మీనాక్షి గ్రేస్ భారత సైన్యంలో కెప్టెన్ గా విధులు నిర్వహిస్తూ మేజర్ గా పదోన్నతి పొంది సొంత గ్రామానికి విచ్చేసిన సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆమె స్వగృహానికి వెళ్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుండి భారత సైన్యంలో చేరి కెప్టెన్ నుండి మేజర్ స్థాయి వరకు ఎదగడం ఆమె మహిళా లోకానికి గర్వకారణమని ఆయన అన్నారు. మీనాక్షి గ్రేస్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ యువత భారత సైన్యంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి వేములవాడ పట్టణ కార్యదర్శిగా చిక్కుడు మల్లేశం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** గురువారం రోజున భారతీయ జనతా పార్టీ వేములవాడ పట్టణ శాఖ కార్యదర్శిగా పార్టీ సీనియర్ నాయకుడు చిక్కుడు మల్లేశం ను నియమించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీకి చిక్కుడు మల్లేశం చేస్తున్న సేవలు వెలకట్టలేని వని ఆయన కొనియాడారు. విశ్వాసనీయత, విలువలు గల కార్యకర్తగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ చిక్కుడు మల్లేశం నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని అభినందించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి వారిని గౌరవిస్తామని తెలిపారు. రానున్న వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రా పెల్లి శ్రీధర్ పిలుపునిచ్చారు. తదనంతరం మల్లేశం మాట్లాడుతూ పార్టీకి తాను చేస్తున్న సేవలు గుర్తించి పట్టణ శాఖ కార్యదర్శిగా తనను నియమించినందుకు పార్టీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. వేములవాడ పట్టణంలో బిజెపి బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి, మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జునలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించిన బ్లూ కోల్డ్ సిబ్బంది.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామ శివారులో బుధవారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు, కురిసిన భారీ వర్షానికి వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే ప్రధాన రహదారిపై చెట్లు రోడ్డుకు అడ్డంగా పడడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని గుర్తించిన వేములవాడ బ్లూ కోల్డ్ పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, మల్లేశంలు వెంటనే అప్రమత్తమై స్థానిక ప్రజలతో కలిసి చెట్లను తొలగించి ప్రమాదం జరగకుండా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడడంతో స్థానిక ప్రజలు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వేములవాడ రూరల్ ఎస్సై మారుతి బ్లూ కోల్డ్ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## అకాల వర్షంతో బొల్లారం గ్రామంలో వరి పంట ధాన్యపు రాశులు నేలపాలు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో బుధవారం అర్ధరాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. పలుచోట్ల భారీ వర్షం కురిసింది. అకాల వర్షం రైతులను ఆగమాగం చేసింది. పలుచోట్ల పంటలు నేలకొరిగాయి. మామిడి తోటలోని కాయలు నేలరాలాయి. రోడ్లకు అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి. కరెంటు తీగలు తెగిపోయాయి. రేకుల ఇండ్ల పైకప్పులు లేచిపోయాయి. వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామంలో సాగుచేసిన వరి పంట రాత్రి కురిసిన భారీ అకాల వర్షానికి మొత్తం నెలకొరిగింది. దీంతో ధాన్యపు రాశులు నేలపాలయ్యాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంట అకాల వర్షంతో నెలపాలు కావడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. అప్పు చేసి పంటలు సాగు చేసామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ అప్పు ఏ విధంగా తీరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుచున్నారు.

# ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా సగ్గు రాహుల్ నియామకం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వేములవాడ పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో పలు పదవులను వారు భర్తీ చేశారు. వేములవాడ పట్టణ ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన సగ్గు రాహుల్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ ఆయనకు నియామక పత్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తమ నియామకానికి కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి కి, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు గడ్డమీద శ్రీనివాస్ కు పట్టణ బిజెపి నేతలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఉత్కంఠకు తెర.

**చివరకు కుదిరిన సయోధ్య.**


**చెరి ఆరు నెలలు అధ్యక్ష పదవి.**

**అధ్యక్ష పదవికి పోటీ చేసిన అభ్యర్థుల అంగీకారం.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం బార్ అసోసియేషన్ హాల్లో జరగగా అధ్యక్ష పదవికి పోటీ చేసిన గుడిసె సదానందం, గుండా రవికి, సమానంగా ఇద్దరికీ 48 ఓట్లు రావడంతో బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి టై అయ్యింది. దీంతో ఎన్నికల అధికారి ఇద్దరి అభ్యర్థులతో చర్చలు జరపగా ఇరువురు సభ్యులు ఒప్పుకోకపోవడంతో ఎన్నికను ఎన్నికల అధికారి కేశన్న గారి గోపికృష్ణ వాయిదా వేయడం జరిగింది. గురువారం రోజున మరొకసారి ఎన్నికల అధికారి ఇద్దరు సభ్యులతో సమావేశం నిర్వహించగా, శాంతియుత వాతావరణం లో ఇరువురు సభ్యులు చెరి ఆరు నెలలు అధ్యక్ష పదవిలో కొనసాగుటకు ఒప్పుకున్నారు. మొదటి ఆరు నెలలు గుండా రవి, తర్వాత ఆరు నెలలు గుడిసె సదానందం పదవిలో కొనసాగుటకు ఒప్పందం కుదిరింది. దీంతో నిన్నటి నుండి ఉత్కంఠకు దారి తీసిన బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలకు తెరపడింది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి హాజరైన బిజెపి వేములవాడ ఇంచార్జి చెన్నమనేని.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి హాజరైన బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు. నూకలమర్రి గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములచే నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరై ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్, మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, మండల ఉపాధ్యక్షులు నారాయణ, కార్యదర్శి శ్రీనివాస్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామ స్వామి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు: టిటిడి ఈవో జె శ్యామల రావు

తిరుపతి, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో జె శ్యామల రావు వెల్లడించారు. కళ్యాణ వేదిక ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులు, శ్రీవారి సేవకులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గ్యాలరీలలో ఉండే భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసిన సకల్యాణ తలంబ్రాలు, స్వామి వారి ప్రసాదం, అన్నప్రసాదాలను క్రమపద్ధతిలో అందించాలని సూచించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వాహనాల పార్కింగ్, గ్యాలరీలోకి భక్తుల ప్రవేశం,నిష్క్రమణలో క్రమపద్ధతి పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టిటిడి ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామి వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు.

# దుర్గం క్రాంతికి ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సన్మానం

## -గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన దుర్గం క్రాంతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 10:**మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం సుజాత రమేష్ దంపతుల కుమారుడు దుర్గం క్రాంతికి ఇటీవల ప్రకటించిన గ్రూప్ 1 లో 552.5 ర్యాంకు సాధించిన సందర్భంగా గురువారం ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సభ్యులు ఘనగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్య సమయంలో తల్లిదండ్రులు కష్టాలను గుర్తించుకొని జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని లక్ష్యం పెట్టుకుని పదో తరగతి 9.7.జిపిఏ సాధించినట్లు తెలిపారు. తిరుపతిలో డిప్లొమా మైనింగ్ పూర్తిచేసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ మరియు 30 వేల ట్యాబు ను స్వీకరించినట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలో సింగరేణి ఉద్యోగం ఓవర్ మాన్ సాధించి మరోసారి అందరి మన్ననలు పొందుతూ ఉద్యోగం చేస్తూ బీటెక్ మరియు డిగ్రీ పూర్తి చేసి ఎన్నో కష్టాలను భరిస్తూ నేడు గ్రూప్ వన్ సాధించి అందరికీ ఆదర్శపరుడయ్యాడన్నారు. ఈకార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సభ్యులు శనిగారపు కుమార్, దుర్గం స్వామి కాదాసి రవీందర్, కోల రాజేష్, దుర్గం రవి, గొర్ల శ్రీనివాస్, పూసల సంపత్ లు వారి కుటుంబ సభ్యులున్నారు.



# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా నందిపాట రాజు

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 10:**మందమర్రి పట్టణానికి చెందిన నందిపాట రాజు నీ ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ గురువారం నియామకపత్రాన్ని ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, అబిద్, జావిద్, చరణ్, చింటూ, కవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిధుల నుండి విడుదలైన సుమారు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జక్కుల తిరుపతి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, గడపగడపకు సిసి రోడ్డు వేసి గ్రామాలను అభివృద్ధి పరచా లనే లక్ష్యంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ కృతనిజయంతో ఉన్నారని, రానున్న రోజులలో మరిన్ని నిధులతో గ్రామాలను అభివృద్ధి పరచడానికి బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు శెట్టిపల్లి రవి కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, బూత్ అధ్యక్షులు కంకణాల రాజు, మండల నాయకులు సండే సారి మల్లికార్జున్, మండల కార్యవర్గ సభ్యులు వినోద్, గౌతమ్, బిజెపి సీనియర్ నాయకులు ఆకుల బాబు, మంద రాజేందర్, తోట శేఖర్, మల్లారం తిరుపతి, ఉప సర్పంచ్ ఆవునూరు తిరుపతి, నరేష్ మరియు బొల్లారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతం





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 10:**మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపతి నగర్, దీపక్ నగర్, భాగ్యనగర్ కాలనీ లకు చెందిన నలుగురు గర్భిణీ మహిళలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం భాగ్యనగర్ కాలనీ సెంటర్ లో శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు పుల్లూరి శివకుమారి, కాంపెల్లి శ్రీమతి, బొల్లం స్వరూప, పులిపాక భాగ్యలక్ష్మి, అయాలు బొల్లి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10** : రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి

2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని,సన్నబియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని,ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు

నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే

అవకాశం ఉందని,స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో

మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని,ఐ.కె.పి. సంఘాల ద్వారా 194,

మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121

కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు.ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులు

అవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, హస్క్ రిమూవర్లు ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయని,రైతులు నిబంధల మేరకు తప్ప, తాలు, మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు.కొనుగోలు చేసి రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు

జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు,జిల్లా స్థాయిలో అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు,ప్రక్రియలో అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు

కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో 2 లక్షల 19 వేల106 రేషన్ కార్డులు ఉన్నాయని,4 వేల 143 మెట్రిక్ టన్నుల,ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ,చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన

చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్కార్డులు.వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజాపంపిణీ

వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే,కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత

శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.నకిలీ పత్తి విత్తనాలు, విక్రయించిన,వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకుసరిహద్దులలోని చెకోపోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను,అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 10:**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏరియా జి.ఎం జి.దేవేందర్ అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని జనరల్ మేనేజర్ కార్యాలయంలో హెచ్.ఓ.డి లకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి.శరత్ కుమార్ (అడ్వైజర్/ సైంటిస్ట్, జి.ఏం.ఓ.ఎఫ్ అండ్ సిసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు పర్యావరణం యొక్క ప్రాముఖ్యత, మరియు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, జి.ఎం కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి.లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఏ ఎం సి చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 10** ఇల్లందకుంట మండల కేంద్రంలో చెందిన సిరికొండ సదానందం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులను గురువారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెద్ది కుమార్ జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మెన్ పోడేటి రామస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు,మాసాడి కిషన్ రావు, యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com